
# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 25, ఆగష్టు 2025 16 పేజీలు



## గుంతలమయంగా పసరా లింగాల రోడ్డు

రాత్రి సమయాల్లో అనేక ప్రమాదాలు

కల్వర్టుపై ఐదేండ్లుగా బీటీ రోడ్డు వైనం

7వ పేజీలో...





# యూరియా కోసం రైతుల తిప్పలు

సిబ్బందీలకు యూరియా హోమ్ డెలివరీ

రైతులకు తప్పని కష్టాలు

పలుకుబడి ఉన్నోళ్లకే యూరియా

చెప్పులతో రైతుల లైన్

డిపోల వద్ద రైతులు క్యూలు

పలుకుబడి ఉన్న కొంతమంది రైతులకు మాత్రమే ఎరువులు అందుతున్నాయి. మిగిలిన వారికి “స్టాక్ లేదు“ అంటూ అధికారులు వెనక్కి పంపుతున్నారు. పంటకు తక్షణమే అవసరమైన యూరియా లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో యూరియా కోసం రైతులు లైన్ లు కట్టారు. పలుకుబడి ఉన్న వారికే యూరియా అందించి సామాన్య రైతులకు మాత్రం యూరియా ను దూరం

2 లో..

వానలు కురవడంతో సాగు పనులు ఊపందుకున్నాయి. అయితే పంటకు అవసరమైన యూరియా ఎరువుల కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. ఉదయం కాంతి పుట్టకముందే ఎరువుల డిపోల ముందు క్యూలు కడుతున్న రైతులు గంటల తరబడి వేచి చూసి చివరికి ఖాళీ చేతులతోనే మిగిలిపోతున్నారు. మండలంలోని పాలంపేట, లక్ష్మీదేవిపేట, నర్సాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో యూరియా కోసం రైతులు తిప్పలు పడుతున్నారు. రైతే రాజ్యం అన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మన్ను కొడుతున్నారు. యూరియా కోసం రైతులు లైన్ లో గంటలు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)



2 లో..

# వినాయక ఉత్సవాల హడావుడి.. ఆరంభం

వినాయక నవరాత్రుల వేడుకల నిర్వహణలో ఉత్సవ కమిటీలు

విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

విద్యుత్తు కనెక్షన్ కు రూ. 500 డిడి చెల్లించాలి

అనుమతికి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలి

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ అధికారులు

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో

తెలుగు సంవత్సరంలో మొదటి పండుగ వినాయక చవితి తో ప్రారంభమవుతుంది. ఆ తర్వాత వరుస పండుగలు జరుపుకుంటారు. ఏ శుభ కార్యక్రమం నిర్వహించాలన్న ముందుగా విఘ్నేశ్వరుడు పూజ నిర్వహిస్తారు. ఆ తర్వాతనే మిగతా కార్యక్రమాన్ని కొనసాగిస్తారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా తలపెట్టిన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేయాలని ఉద్దేశంతో విఘ్నేశ్వర పూజకు మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ క్రమంలోనే ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను అత్యంత ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. వినాయక చవితి పండుగకు మరో నాలుగు రోజులు మాత్రమే వ్యవధి ఉన్నది. ఈనెల 27న వినాయక చవితి



2 లో..

# భారీగా మావోయిస్టుల డంప్ స్వాధీనం

ములుగు క్రైం, ప్రభాతవార్త :

నక్సల్ నిర్మూలన ప్రచారంలో భాగంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలోని క్యాంప్ మెటగూడ ప్రాంతంలోని కోయిమెంట కొండ గ్రామంలో నక్సలైట్లు దాచిపెట్టిన పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు మరియు ఇనుప పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు, 203 కోబ్రా కార్ప్స్, 241 బస్తర్ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ జిల్లా దళాల సంయుక్త బృందం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం ఎరాపల్లి, కోయిమెంట, దరేలి, బోటెలంక, మార్కన్‌గూడ మరియు చుట్టుపక్కల ఉన్న అటవీకొండలకు బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో, కోయిమెంట అటవీకొండలో నక్సలైట్లు దాచిపెట్టిన డంప్ మెటీరియల్ కనుగొన్నారు. దానిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మెటీరియల్‌లో దేశీయంగా తయారు చేసిన రైఫిల్స్, తీబిలి లాంచర్లు, పేలుడు పరికరాలు, పెద్ద సంఖ్యలో ఇనుప క్లాంప్‌లు

# యూరియా కోసం రైతుల తిప్పలు

### (మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నారు.

**బ్లాక్ మార్కెట్ భూతం**

రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకున్న కొందరి బ్లాక్ మార్కెట్ దళాలు చెలరేగుతున్నాయి. అధికారిక ధర కంటే కేజీకి రూ.50 నుంచి రూ.100 ఎక్కువకు యూరియా అమ్మకాలు జరుగుతున్నాయి. ఒకవైపు పంటలో పెట్టుబడులు పెరుగుతున్నాయి, మరోవైపు బ్లాక్ మార్కెట్ భారం మోస్తున్నాం అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల అవసరాన్ని అవకాశంగా మలుచుకొని కొందరు బ్రోకర్ రాజకీయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు వారి ఆవేదనను వ్యక్తం చేశారు. పంట నష్టపోతే మేము ఎవరిని ఆశ్రయించాలి..? అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.

**చెప్పులతో లైన్**

యూరియా కోసం రైతులు పడే తిప్పలు అంత ఇంత కాదు. రైతులు లైన్ లో నిల్చోలేక చెప్పులను లైన్ లో ఉంచిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. యూరియా కోసం గంటల తరబడి లైన్ లో నిల్చోలేక రైతులు తమ చెప్పులతో లైన్ కట్టించారు. రైతే రాజు అని అన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించట్లేదు. యూరియా కోసం రైతులను లైన్ లో నిల్చోబెట్టే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. దింతో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి.

**రైతులకు యూరియా అందించాలి : కన్నెబోయిన వీరేందర్, భాజపా నాయకుడు**

ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు తీవ్ర నష్టాలను అందిస్తుందని, గతంలో ఎన్నడూ యూరియా కొరత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు ఎలాంటి న్యాయం చేశారు. సంబంధిత సిబ్బందికి యూరియా బస్తాలు ఇవ్వడం, రైతులకు మాత్రం ఇవ్వకుండా లైన్ లో ఉంచడం ఎంతవరకు న్యాయం, ఇదేం రాజకీయం అని ప్రశ్నించారు.



**రైతులకు న్యాయం చేయాలి : నర్ర బద్రి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు**

మా ప్రభుత్వ పాలనలో యూరియా కొరత



ఏర్పడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మాత్రం తెలంగాణ రైతులను మోసం చేస్తోంది. యూరియా కొరత చూపించి రైతులకు అన్యాయం చేస్తోంది. ఇలాంటి ప్రభుత్వాన్ని నమ్మి మోసపోవద్దు. రైతే రాజు అనే నినాదాన్ని కాపాడి న్యాయం చేయాలి.

# ఉత్సవాల ఆరంభం

### (మొదటి పేజీ తరువాయి..)

పర్వదినం జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. నవరాత్రి వేడుకలను నిర్వహించేందుకు గాను ఉత్సవ కమిటీలను గ్రామాల్లో ఏర్పాటు చేసుకున్నారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వేడుకలను జరుపుకునేందుకుగాను విగ్రహాలను గ్రామాలకు తరలించే పనిలో నిమగ్నమయ్యారు. ముందుగా అనుమతులు తీసుకున్న తర్వాతే గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి. ఈ మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉత్సవ కమిటీలతో సమావేశాలను నిర్వహించి నియమ నిబంధనలు పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తీసుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. 500 రూపాయలు డిడి చెల్లిస్తేనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు గ్రామాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు తెలియజేస్తున్నారు. ఉత్సవాల నిర్వహణలో తగిన జాగ్రత్తలు కూడా తీసుకోవాలని పదేపదే ఒకవైపు పోలీస్, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా గణేష్ మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ జారీ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులను ముందుగా పరిశీలిస్తారు. దరఖాస్తులు చేసుకునేటప్పుడు ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహాల ఎత్తు, ఏర్పాటు చేసే ప్రదేశము, నిమజ్జనం చేసే రోజు, నిమజ్జన ప్రదేశము తదితర వివరాలను దరఖాస్తులో సూచించాలి. దరఖాస్తుల అనంతరం పరిశీలించి పూర్తిస్థాయి సమాచారము సక్రమంగా ఉంది అనుకుంటే అధికారులు వెంటనే అనుమతిస్తూ క్యూఆర్ కోడ్ జారీ చేస్తారు. ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేస్తారు. దాదాపు విగ్రహాలను ఏర్పాటు చేయని గ్రామము ఉండదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో గ్రామాలలో ఉత్సవ కమిటీల ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి గ్రామంలో, మున్సిపాలిటీల పరిధిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి ఉత్సవాలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. మండపాల ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకునేందుకు వెబ్సైట్ లో వివరాలను నమోదు చేసుకోవాలి. చేసుకున్న దరఖాస్తులు ఆధారంగానే అనుమతులు జారీ చేస్తారు.




ఉత్సవ కమిటీ సభ్యులు మండపాలలో పోలీసుల అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీసులు చేసిన సూచనలు తప్పనిసరిగా ప్రదర్శించాలి. ఈ మేరకు గ్రామాల్లో పోలీసులు సూచనలు చేస్తున్నారు. అన్ని మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల వద్ద పూర్తి బాధ్యత నిర్వాహకులదే. ఎక్కడ వినాయక మండపాన్ని ఏర్పాటు చేస్తారో సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. నిర్ణయించిన సమయం ప్రకారం నిమజ్జనం చేయాలి. గణేష్ మండపాలను ఏర్పాటు చేసేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. మండపాల వద్ద డిజెలు ఏర్పాటు చేయవద్దు. అంతేకాకుండా మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు చేయడం తదితర కార్యక్రమాలను నిషేధిస్తూ పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. సందేహాలు ఉంటే పోలీసు అధికారులకు లేదా 100 కు సమాచారం ఇవ్వాలని పోలీస్ శాఖ సూచిస్తుంది. విద్యుత్ శాఖ అధికారులు కూడా గణేష్ మండపాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణకు పలు సూచనలు చేశారు. నియమ, నిబంధనలను పాటిస్తూ ఉత్సవాలు జరుపుకోవాలని అంటున్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ కనెక్షన్ నిమిత్తం 500 రూపాయలు డిడి చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. మండపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. వర్షాకాలం కావడంతో మండపాలను ఇనుప పైపులతో నిర్మించి ఇబ్బందులకు గురికా వద్దని విద్యుత్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. గ్రామాలకు ఎత్తైన వినాయక విగ్రహాలను తీసుకువచ్చేటప్పుడు విద్యుత్ లైన్ల అడ్డుగా వస్తే అధికారులకు తెలియజేసి ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద విద్యుత్ సౌకర్యం నిమిత్తం ఏర్పాటు చేసే వైర్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అతుకుల వైర్లను వాడవద్దని అధికారులు పేర్కొన్నారు. మండపాలకు, విగ్రహాలకు చిన్న చిన్న లైట్లు వాడవద్దని అన్నారు. మైక్ సెట్ లు సౌండ్ బాక్సులు పెట్టే దగ్గర అనుభవజ్ఞులైన మెకానికులతో ఫిట్టింగ్ చేయించుకోవాలని విద్యుత్ ప్రమాదాలు జరిగితే విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫోన్ చేయాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఘర్షణలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా పోలీస్ శాఖ ఉన్నత అధికారులు కోరారు. నియమ నిబంధనలు ఉల్లంఘించి ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అందుకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన తర్వాత ప్రతిరోజు పూజా కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడతారు. పెద్ద ఎత్తున భక్తులు ఉత్సవాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు అవుతారు. ఈ క్రమంలోనే ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేలా ఒకవైపు పోలీస్ శాఖ, మరోవైపు విద్యుత్ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటు గాను ఉత్సవ కమిటీల సభ్యులు ప్రజల నుండి విరాళాలను సేకరిస్తున్నారు. ముఖ్యంగా వివిధ పార్టీల నాయకుల వద్దకు వెళ్లి ఉత్సవాల నిర్వహణకు చందాలు ఇవ్వాలని కోరుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరిని కాదనలేక నాయకులు తోచిన విధంగా చందాలు ఇవ్వక తప్పడం లేదు. ఎవరిని కాదన్నా ఎన్నికల సమయంలో కొంతమేరకు నాయకులకు ఇబ్బంది కలిగే పరిస్థితి నెలకొంటుంది. దీంతో ఆయా పార్టీల నాయకులు విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవాల నిర్వహణకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు.

# భారీగా మావోయిస్టుల డంప్ స్వాధీనం

### (మొదటి పేజీ తరువాయి..)

మరియు ఇనుప ప్లేట్లు ఉన్నాయని, సైనికులకు హాని కలిగించడానికి నక్సలైట్లు ఈ పదార్థాలను ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారని, అయితే సకాలంలో దానిని స్వాధీనం చేసుకోవడం ద్వారా వారి కుట్రను భగ్నం చేశారని భద్రతా దళాలు వెల్లడించారు. దేశీయంగా తయారు చేసిన రైఫిల్, బిజిఎల్ లాంచర్, బిజిఎల్ లాంచర్ బారెల్, విరిగిన యుఎవి నేత్రా ప్రొపెల్లర్, ఎలక్ట్రిక్ హోల్డర్ వెల్డింగ్, బెంచ్ వైస్, స్టీల్ పైపు, ఇనుప రాడ్, ఇనుప బేస్ ప్లేట్, పోల్ యాంగ్లర్, ఇనుప క్లాంప్, గ్రౌండ్ సపోర్టర్, ఇనుప క్లాంప్‌లు, ఇనుప క్లాంప్‌లు, ఇనుప టిట్టైప్ క్లాంప్‌లు, బ్లాక్ యూనిఫాం, మందుగుండు సామగ్రి పర్సు, విరిగిన ఇన్వర్టర్ బ్యాటరీ కేసింగ్, ఎలక్ట్రిక్ వైర్, ఎలక్ట్రిక్ ఎక్స్‌టెన్షన్ బోర్డును స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్ తర్వాత, జవాన్లందరూ సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చారని, నక్సలైట్ల డిజైన్లను మూలాల్లోనే తుడిచిపెట్టడానికి భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆపరేషన్లు కొనసాగుతాయని భద్రతా దళాలు తెలిపారు.

# నేడు, రేపు ఎన్జీ కళాశాలలో జాతీయ సదస్సు

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 24 :*

నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఆగస్టు 25, 26 తేదీలలో జీవ శాస్త్రాల విభాగాల ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు జీవశాస్త్రాల పాత్ర' అనే అంశంపైన జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, సదస్సు సంచాలకులు ఎం. అనిల్ కుమార్ తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ విశ్వ విద్యాలయాల నుండి ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆచార్యులు డా. రామాచారి పాల్గొంటుండగా, సదస్సు సంచికను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన మరో ఆచార్యులు డా. టి, పి. రాధా కృష్ణన్ విడుదల చేస్తారని తెలిపారు. రెండు రోజులపాటు జరిగే సదస్సులో ఆయా సాంకేతిక సమావేశాలకు డా. అంతటి శ్రీనివాస్, డా. పి. రవి కుమార్, డా. రూప, డా. ఎం. తిరుమల, డా. వై.వి. ఆర్. ప్రసన్న కుమార్, డా. బి. అనిల్ కుమార్, డా. బి. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహిస్తారని అన్నారు. రిసోర్స్ పర్సన్లుగా తెలంగాణ విశ్వవిద్యాలయానికి చెందిన డా. జి. బాల కిషన్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం ఆచార్యులు డా. శ్యాం ప్రసాద్ లాల్, ఐ ఐ టి చెన్నై నుంచి డా. అయోధ్య, బ్రెయిన్ పూల్ ప్రొఫెసర్ గంగ రాజు, బెస్ట్ యూనివర్సిటీకి చెందిన ప్రొ వైస్ ఛాన్సలర్ డా. నాగజ్యోతి పాల్గొంటారని తెలిపారు. ముగింపు సమావేశంలో కూడా బెస్ట్ యూనివర్సిటీకి చెందిన ప్రొ వైస్ ఛాన్సలర్ డా. నాగజ్యోతి ముఖ్య అతిథిగా పాల్గొంటా రని తెలిపారు. కావున మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధి లోని అన్ని పి.జి., డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు సదస్సులో పాల్గొని 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు జీవశాస్త్రాల పాత్ర'పైన తమ అవగాహనను విస్తృతం చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకొని పత్ర సమర్పణ కూడా చేయవచ్చని తెలిపారు.

# నేడు నీలగిరికి రానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదరం రాజ నర్సింహా

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 24 :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మరియు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్, టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా సోమవారం జిల్లా కేంద్రానికి రానున్నట్లు మంత్రి కోమటిరెడ్డి కార్యాలయం పేర్కొంది. ఉదయం ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని బేగంపేట ఎయిర్పోర్ట్ నుంచి బయలుదేరి 10:30 గంటలకు నల్గొండలోని ఎన్జీ కళాశాల గ్రౌండ్ కు చేరుకుంటారు. అక్కడి నుంచి జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు చేరుకుని కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1 కోటి 50 లక్షలతో ఏర్పాటు చేసిన లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ను మంత్రులు ప్రారంభిస్తారు. అనంతరం 11:15 మెడికల్ కళాశాలకు చేరుకొని కళాశాల విద్యార్థులతో మాట్లాడుతారు. మెడికల్ కళాశాలలో కార్యక్రమం ముగిసిన అనంతరం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో లాప్రోస్కోపిక్ సర్జరీ యూనిట్ ప్రారంభోత్సవం, మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులతో జరిగే కార్యక్రమంలో మంత్రులతో పాటు ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రాలజీ హాస్పిటల్ చైర్మన్, పద్మ విభూషన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ జి.వి.రావు, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనున్నారు.

# పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు సత్తా చాటాలి

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



దక్షి ణ భారత తొలి బహుజన వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో బహుజనులు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని పాపన్న విగ్రహం కమిటీ అధ్యక్షులు సొల్తీ సారయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ అధ్యర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సారయ్య గౌడ్, రమేష్ గౌడ్ మాట్లాడుతూ క్షత్రియ వంశస్తులే రాజులు కావాల్సిన తరుణంలో ఒక సామాన్యుడు, గీత కార్మిక కుటుంబానికి చెందిన సర్వాయి పాపన్న గౌడ్ 33 కోటలను జయించిన వీరుడన్నారు. ఎలాంటి అవకాశాలు లేని పాపన్న గౌడ్ గోల్కొండ కోటకు రాజయినప్పుడు ఆర్థికంగా, రాజకీయంగా అవకాశాలున్న నేటి తరుణంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో గౌడ కులస్తులు ఇతర బీసీ కులాలతో ఏకమై అధిక స్థానాలు సాధించాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక్క గౌడ కులస్తులకే చెందిన వాడు కాదని, బావుజను లందరికి చెందిన వాడన్నారు. ఛత్రపతి శివాజీకి సమాకాళీకుడయిన పాపన్న గౌడ్ చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యంశాల్లో చేర్చాలని, అసెంబ్లీ, పార్లమెంట్ హాల్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం పెట్టాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ కోశాధికారి ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గండి లింగయ్య గౌడ్, మాచర్ల ఐలుమల్లు గౌడ్ గౌడ్, గౌడ్, నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, కోల వెంకటేశ్వర్లు గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, మంచిక రాజు గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, కొండి రాము గౌడ్, గంధసిరి సామ్రాజ్యం గౌడ్, గౌడ్, సొల్తీ సాయికుమార్ గౌడ్, కల్లెపు వెంకట్ నారాయణ గౌడ్, గోడిశాల మల్లయ్య గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, దుపటి కుమార్ గౌడ్, కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్, వేముల రవి గౌడ్, గండి రవి గౌడ్, గండి నర్సయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, అశోక్ గౌడ్, గండి సంతోష్ గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, తాళ్లపెల్లి చంద్రిమోళి గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గండి రాము గౌడ్, సొల్తీ రవి గౌడ్, బాల్నే రాజు గౌడ్, జూలూరి శివ గౌడ్, బైరి నాగరాజు, దొంతి సంతోష్ గౌడ్, తాళ్లపెల్లి చేరాలు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



మండలంలోని అమీనాబాద్ గ్రామంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిల్చారు. ఇటీవల అమీనాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సయ్యద్ మోలానా తండ్రి సయ్యద్ అసూల్ మరణించారు. ఈ మేరకు వారి కుటుంబ సభ్యులకు 17,800 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మాజీ వార్డ్ మెంబర్ మురహరి శంకర్ ఊరుకొండ వెంకన్న ఊరుగొండ కుమార్ స్వామి గుండెబోయిన రమేష్ గోనే స్వామి, జన్ను స్వామి సింగరబోయిన రాజు, బండి దిలీప్, మురహరి రఘు, దార రంజిత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రిమాండ్ ఖైదీ సుచరిత మృతిపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

**-కీర్తిశేషులు ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారికివినతిపత్రం**

నర్సంపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త



నర్సంపేట అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతు దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్. ఎమ్మెస్పీ జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ తడుగుల విజయమాదిగ ఎమ్మార్పీఎస్. ఎంఎస్పిరాష్ట్ర ప్రతినిధి ములుగు జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ ఇటీవల నర్సంపేట సబ్ జైలుకు ఈనెల 13వ తేదీన అరెస్టు చేసి నర్సంపేటలోని ప్రత్యేక మహిళ జైలుకు సుబేదారి పోలీసులు డిమాండ్ చేయడం జరిగింది. జైలు సూపర్డెంట్ అయినాలక్షీ స్మృతి రిమైండ్ ఖైదీ పెండ్యాల సుచరిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో ఆర్డీవోకు మెమొరం ఇవ్వడం ప్రభుత్వ అధికారులు సంఘటనపై అధికారి నిరక్ష్యం వ్యవహరించిందని సస్పెండ్ చేయడం దీనితో విచారణ కోసం పెండ్యాల సుచరిత పై దాడి హత్య చేసిన వెంటనే సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ డిమాండ్ చేస్తూ ఈరోజు ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం. సుప్రీంకోర్టు ఆదేశాలనుసారంగాజైలు ఆవరణలో ఉన్నటువంటి. సీసీ టీవీ ఫుట్వేదలను. వెలికి తీసి నిషితముగా పరిశీలించి అందుకు కారణమైన బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం వెంటనే మృతురాలి కుటుంబానికి 50లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలన్నారు. ఉండడానికి ఇల్లు స్థలం కేటాయించాలన్నారు. మృతురాలి కూతురుకు ఉన్నతమైన విద్యను అందించేలా ప్రభుత్వ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేస్తూ నర్సంపేట జిల్లా ఆస్పత్రిలో రిమాండ్ మహిళా ఖైదీలకు వైద్య సేవలు అందించుటకు ప్రత్యేక సెల్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కొడారి రవి, నర్సంపేట చర్పంచులు, ఫోరం అధ్యక్షులు మునిగే యాకోబు, కొలకలూరి నిరంజన్, ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులు జన్ను ప్రభాకర్, వినయ్ కుమార్, జాకీ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చెన్నరావుపేట, ఆగస్టు, 24, ప్రభాతవార్త




మృతుల కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలం లోని అక్కల్ చెడ గ్రామ కట్టయ్య పల్లెకు చెందిన మంకు శశిరేఖ శనివారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని మృతదేహం పై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఉప్పరపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి తల్లి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రామ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ జెడ్పీ కో ఆప్షన్ ఎండి రఫీ, తూటి శ్రీనివాస్ విజయరామరాజు, కుండే మల్లయ్య, అనుముల కుమారస్వామి, శ్రీధర్ రెడ్డి, విజేందర్ రెడ్డి, అమ్మ రాజేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన వృద్ధురాలు దీక్ష

**-బాధిత వృద్ధురాలకు అండగా ఎమ్మార్పీఎస్ నాయకులు**

నల్లబెల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త.



తన కుమారుడు తనను మోసం చేసి తనకున్న ఒక ఎకరం 10 గంటల వ్యవసాయ భూమిని తన కోడలు పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంఘటనతో లబోది పోమంటూ ఆ వృద్ధురాలు అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో పాటు రెండవ రోజు తనకు న్యాయం జరగాలని కోరుతూ నల్లబెల్లి బస్టాండ్ లో దీక్ష చేపట్టింది. దీంతో రెండవ రోజు ఆదివారం దీక్ష చేపట్టిన వృద్ధ బాధితురాలుకు అండగా మేముంటాం అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలుపుతూ కూర్చున్నారు. రుద్రగూడెం గ్రామానికి చెందిన లద్దనూరు రాజయ్య భార్య సూరమ్మ రెండవ కుమారుడు యుగంధర్ తల్లికి ఉన్నటువంటి ఒక ఎకరం 10 గుంటల వ్యవసాయ భూమిని పెన్షన్ ఇప్పిస్తా అమ్మ అంటూ నమ్మించి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయానికి రప్పించి సంతకాలు చేయించడంతోపాటు తన రెండవ కోడలైన పరిపూర్ణ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని వృద్ధురాలు ఆవేదన చెందుతూ ఆమె గోడును వెల్లపుచ్చుకుంది. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఆ వృద్ధ బాధితురాలు దీక్ష చేపట్టిన స్థలానికి చేరుకొని వృద్ధురాలికి అండగా మేముంటాం అంటూ ధైర్యం నింపారు. ఈ సందర్భంగా అన్నగారిన వర్గాల ఐక్యవేదిక జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పరికి కోర్నల్ మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిని మోసం చేసి తల్లి పేరుతో ఉన్న వ్యవసాయ భూమిని కాజేసిన వ్యక్తిని కఠినంగా శిక్షి ంచి ఆ వృద్ధురాలు న్యాయం జరిగేలా చూడాలని సంబంధిత రెవెన్యూ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. వీరి వెంట నాయకులు పోలిపాక అరుణ్. కోయల రవీందర్. బైరిపాక సుధాకర్ కుక్క ముడి ముత్యం. వెన్నెల తదితరులు పాల్గొన్నారు..

JAYAMUKHI EDUCATIONAL SOCIETY's
JAYAMUKHI COLLEGE OF PHARMACY
(Approved by PCI, New Delhi and Affiliated to Kakatiya University, Warangal)
NARSAMPET, Dist. Warangal - 506 332 (Telangana)
Accredited by NAAC
WANTED FACULTY
Jayamukhi College of Pharmacy is looking for experienced dynamic and dedicated candidates for the following posts. Interested candidates may mail or send their bio-data along with two photos & copies of the certificates within 7 days.
PROFESSORS/ASSOCIATE PROFESSORS/ASSISTANT PROFESSORS
For B. Pharm. / M.Pharm. / Pharm.D
Pharmaceutical Analysis, Pharmaceutics, Pharmacology, Pharmaceutical Chemistry, Pharmacognosy & Pharmacy Practice
Qualifications as per PCI Norms
Email: jcpn.ku@gmail.com
Sd/- Principal

JAYAMUKHI INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES
AUTONOMOUS, NARSAMPET, WARANGAL-506332 (TG) Ph:8897971169, 9398077432
Notification for SPOT ADMISSION into Ist Year B.Tech for the Academic Year 2025-26
Applications are invited from the eligible candidates as per the guidelines given by Convenor TGEAPCET- 2025, on or before 29-08-2025 in the college premises for following courses.

| B.TECH | CSE | CSE(AIML) | CSE(DS) | CSIT | ECE | EEE | MECH | CIV |
| --- | --- | --- | --- | --- | --- | --- | --- | --- |

sd-Principal



# తుమ్మల చెరువును కాపాడండి

## తూముల షట్టర్ రిపేరు తెరుచుకోని తూములు

**అశ్వాపురం,ప్రభాతవార్త,ఆగస్టు24**

మండలంలో సుప్రసిద్ధ సాగునీటి వనరువైన కాకతీయుల కాలం నాటి తుమ్మలచెరువుకు వర్షాధారంతో 17 అడుగుల నీళ్లు వచ్చినాక చెరువు ఆయకట్టు రైతులు ఇక పంటలు పూర్తిగా పండుతాయని ఆనందం వ్యక్త పరుస్తున్న సమయంలో తుమ్మల చెరువు ప్రధాన తూము దగ్గర వున్న షట్టర్ రిపేరై షట్టర్ తెరుచుకోవట్లేదు.ఇటీవల కురుస్తున్న వర్షాలకు పొలాలకు చెరువు నీళ్లు అవసరం లేకుండా వుండటంతో ఆయకట్టు రైతులు షట్టర్ ను దించి తూములు కట్టేసినారు.గత మూడు నాలుగు రోజులుగా వర్షాలు లేకపోవటంతో తిరిగి తూములు ఓపెన్ చేద్దామనుకుని కొంత మేరకు ఓపెన్ చేయగానే షట్టర్ లేవకుండా ఆగిపోయింది.ఈ సమయంలో చెరువులో నీళ్లు 15 అడుగుల మేర ఉండటం,షట్టర్ కొంత మేరకు లేచి సుమారు ఒక ఇరవై ఇంజన్ల నీళ్ళు బయటకు ప్రవహించడంతో ఆ నీళ్లలో దిగి రిపేర్ చేయటం చాలా కష్టసాధ్యమైన పనైపోయింది.ఈ సమయంలో పంటపొలాలకు దాదాపు అధికారిక లెక్కల ప్రకారమే 4500 ఎకరాల ఆయకట్టు రైతుల పంటపొలాలకు నీళ్లు అవసరమై ఉండటంతో రైతులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. ప్రతీ సీజన్ కు ముందు షట్టర్ లు సరిచూసుకుని ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని,ఈ రకంగా చెరువులను పట్టించుకోకపోవటం ,పర్యవేక్షణా లోపంతో ఈ పరిస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు.గతంలో చెరువు మరమ్మత్తులకు సుమారు ఏడు కోట్ల ఎనభై లక్షలు మంజూరు అయ్యాయని,అవి అరకొర గానే ఉండటంతో పాత షట్టర్ నే తిరిగి నిర్మించడంతో ఆది ఇప్పుడు సమస్యగా మారిందని ప్రభుత్వం సీతారామ నీళ్ల తుమ్మలచెరువు కి ఇచ్చిన రోజు దేవుడు ఎరుగు గాని ముందు యుద్ధ ప్రాతిపదికన మెయిన్ తూము షట్టర్ రిపేరు చేయాలని,వర్షాధారిత చెరువులపై ప్రభుత్వం లష్కర్ లను ఏర్పాటు చేసి పర్యవేక్షి ంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వం పెన్షన్లను తక్షణమే పెంచాలి

**చింతకాని ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు భాగంగా పెన్షన్లు తక్షణమే పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలో నేరడ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కోట శంకర్‌రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ...పెన్షన్‌లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న హైదరాబాదులో నిర్వహించబోయే మహాగర్జనలో భాగంగా ఈ నెల 30న బోనకల్లులో పెన్షన్ దారుల సన్నాక సదస్సు ను నిర్వహించడం జరుగుతుందని అర్హులైన పెన్షన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిర్రా ఉపేందర్రావు, మండల ప్రధాన కార్యదర్శి కుక్కల దిలీప్, గ్రామ ప్రధాన కార్యదర్శి పెరిక ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కనకపుడి రాములు, కనకపుడి శంకర్రావు, కోటా రవి, కోట శివాజీ, కనకపుడి శివకృష్ణ, కనకపూడి మహేష్, తదితర వృద్ధులు వికలాంగులు పాల్గొన్నారు.



# గోదావరి వద్ద బురదమయమైన స్నానఘట్టాల ఘాట్

**-యుద్ధప్రాతిపదికన శుభ్రం చేస్తున్న పంచాయతీ యంత్రాంగం**

**-ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న సబ్‌కలెక్టర్**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**




ఇటీవల వచ్చిన గోదావరి వరదల కారణంగా గోదావరి నదీ తీరప్రాంతంలో గల స్నానఘట్టాల ఘాట్ వద్ద అడుగున్న మేర ఒండ్రు చేరి బురదమయం అయ్యింది. భక్తులు గోదావరి పుణ్యస్నానాలకు వెళ్ళలంటే జారుతున్న క్రమంలో పంచాయతీ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన శుభ్రం చేస్తున్నారు. సుమారు 6 నుంచి 10 మంది స్కావెంజర్‌లు షిఫ్ట్‌ల వారీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే గోదావరి నది తీరప్రాంతం అయిన కళ్యాణకట్టఘాట్, స్నాన ఘట్టాల ఘాట్‌లను శుభ్రం చేశారు. ఈ ప్రక్రియను భద్రాచలం నూతన సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ ఎప్పటికప్పుడు సమీక్షిస్తుండగా పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షిస్తున్నారు. సకాలంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా స్నానఘట్టాలు ఘాట్, కళ్యాణకట్ట ఘాట్‌లను శుభ్రపరిచడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# భారీగా మావోయిస్టుల డంప్ స్వాధీనం

**చర్ల, ప్రభాతవార్త :**

నక్సల్ నిర్మూలన ప్రచారంలో భాగంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలోని క్యాంప్ మెటగూడ ప్రాంతంలోని కోయిమెంట కొండ గ్రామంలో నక్సలైట్లు దాచిపెట్టిన పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలు మరియు ఇనుప పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు, 203 కోబ్రా కార్ప్స్, 241 బస్తర్ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ జిల్లా దళాల సంయుక్త బృందం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం ఎరాపల్లి, కోయిమెంట, దరేలి, బోటెలంక, మార్కన్‌గూడ మరియు చుట్టుపక్కల ఉన్న అటవీకొండలకు బయలుదేరింది. ఆపరేషన్ సమయంలో, కోయిమెంట అటవీకొండలో నక్సలైట్లు దాచిపెట్టిన డంప్ మెటీరియల్ కనుగొన్నారు. దానిని సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మెటీరియల్‌లో దేశీయంగా తయారు చేసిన రైఫిల్స్, తీబిలి లాంచర్లు, పేలుడు పరికరాలు, పెద్ద సంఖ్యలో ఇనుప క్లాంప్‌లు మరియు ఇనుప ప్లేట్లు ఉన్నాయని, సైనికులకు హాని కలిగించడానికి నక్సలైట్లు ఈ పదార్థాలను ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నారని, అయితే సకాలంలో దానిని స్వాధీనం చేసుకోవడం ద్వారా వారి కుట్రను భగ్నం చేశారని భద్రతా దళాలు వెల్లడించారు.దేశీయంగా తయారు చేసిన రైఫిల్, బిజిఎల్ లాంచర్, బిజిఎల్ లాంచర్ బారెల్, విరిగిన యుఎవి నేత్రా ప్రొపెల్లర్, ఎలక్ట్రిక్ హోల్డర్ వెల్డింగ్, బెంచ్ వైస్, స్టీల్ పైపు, ఇనుప రాడ్, ఇనుప బేస్ ప్లేట్, పోల్ యాంగ్లర్, ఇనుప క్లాంప్, గ్రౌండ్ సపోర్టర్, ఇనుప క్లాంప్‌లు, ఇనుప క్లాంప్‌లు, ఇనుప టిటైప్ క్లాంప్‌లు, బ్లాక్ యూనిఫాం, మందుగుండు సామగ్రి పర్సు, విరిగిన ఇన్వర్టర్ బ్యాటరీ కేసింగ్, ఎలక్ట్రిక్ వైర్, ఎలక్ట్రిక్ ఎక్స్‌టెన్షన్ బోర్డును స్వాధీనం చేసుకున్నారు.ఆపరేషన్ తర్వాత, జవాన్లందరూ సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చారని, నక్సలైట్ల డిజైన్లను మూలాల్లోనే తుడిచిపెట్టడానికి భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆపరేషన్లు కొనసాగుతాయని భద్రతా దళాలు తెలిపారు.

# ప్రమాదకరంగా కరెంట్ తీగలు

**ఇండ్లపై వేలాడుతున్న హైటెన్షన్ తీగలు**

**చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు**

**పట్టించుకోవడం లేదంటూ**

**బాధితుల ఆవేదన**

**చింతకాని ప్రభాతవార్త**



విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయనే వార్తలు, సంఘటనలు రాష్ట్రంలో తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వంటి నాయకులు ఈ సమస్యపై అధికారులను అప్రమత్తం చేసి, ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సవరించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలో నేరడ గ్రామంలో నేరడ నుండి లచ్చగూడెం వెళ్లే దారిలో కరెంటు తీగలు ప్రమాదకరంగా తయారయ్యాయి. భవనంపైన ఉన్న మెయిన్ లైన్ కిందకు వాలిపోయి వర్షం, గాలి వచ్చినప్పుడు ఒకదానికొకటి తగులుతూ ఉండటంతో విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఇండ్ల పైన కరెంట్ తీగలు యమపాశాల్ల వేలాడుతున్నా విద్యుత్ అధికారులు చోద్యం చూస్తున్నారంటూ గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై ఎన్నో సార్లు విద్యుత్ అధికారులకు చెప్పినా వారు స్పందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి భవనం పై ప్రమాదకరంగా వేలాడుతున్న కరెంట్ తీగలను సవరించి విద్యుత్ ప్రమాదం నుండి కాపాడాలని కోరుతున్నారు.



## ఆటో బోల్తా పలువురికి గాయాలు

చెన్నారావుపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త



ఆటో బోల్తా పడి పలువురికి గాయాలైన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో ఆదివారం నెలకొంది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి. నెల్లికుదురు మండలం మేచ రాజు పల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలో బంధువుల ఇంట్లో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి వచ్చారన్నారు తిరిగి వారంతా ఆటోలో వెళుతున్న క్రమంలో జల్లి బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిందన్నారు.ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలయ్యాయి అన్నారు.వెంటనే వారిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## యూరియా కోసం రైతుల ఇబ్బందులు

చెన్నారావుపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త



యూరియా బస్తాల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న దుస్థితి మండలంలో వెలుగుంది.గత కొద్ది రోజులుగా యూరియా సరఫరా అవుతున్నప్పటికీ రైతులకు పూర్తిస్థాయిలో అందకపోవడంతో నాన తంటాలు పడుతున్నారు. కాగా యూరియా లోడు వస్తుంది అనే విషయం తెలుసుకున్న రైతులు మండలంలోని పాపయ్యపేట అమీనాబాద్ సొసైటీ గోదాముల వద్ద తెల్లవారుజామున బార్లు తీరారు.ఈ సందర్భంగా పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ మహిళలు వృద్ధులు పిల్లలు అని తేడా లేకుండా లైన్లో ఉండాల్సి వస్తుంది అన్నారు.పంటలను కాపాడుకునేందుకు తాము ఇబ్బందులు పడుతున్నామన్నారు.యూరియా సరఫరాలో ప్రభుత్వం ఇలా నిరక్ష ్యం చేయడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పూర్తిస్థాయిలో యూరియా నిలువలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారు.

## నాచినపల్లి శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

దుగ్గొండి,ఆగస్టు 24,ప్రభాతవార్త



మండలంలో ని నాచినపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతలన కమిటీ అధ్యక్షుడిగా చెన్నూరి కిరణ ్‌రెడ్డిని ఎన్నుకున్నారు.ఆదివారం ఆలయ సమావేశం జరిగింది.ఉపాధ్యక్షులుగా నల్ల శ్రీనివాస్ రెడ్డి, మంద చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి జటబోయిన సురేష్, కోశాధికారి పుచ్చకాయల రమణారెడ్డి, సహాయ కార్యదర్శి పుట్టపాక రాజేందర్, 30మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు చెన్నూరు కిరణ్‌రెడ్డి మాట్లాడుతూ రామాలయ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నామన్నారు .ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్ది భక్తులకు చేరువచేయడం జరుగుతుందన్నారు.గ్రామస్తులు అందరికి

# గ్రామాగ్రామాన ఎంసిసిఐయు పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి,ఆగస్టు 24,ప్రభాతవార్త




గ్రామాగ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు.మండలంలోని గిర్నిబావి జిఆర్‌బి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీకి సిద్ధం కావాలన్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల్లో పేరుకు పోయిన స్థానిక సమస్యలపై పోరాటాలను నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగానికి కనువిప్పు కలిగించాలన్నారు.గ్రామాల్లో స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించలేకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదన్నారు.గ్రామల్లో పేరుకు పోయిన సమస్యలను గుర్తించి పరిష్కరం చేపట్టాలన్నారు.సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు.అనంతరం సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి సురవరం సుధాకర్‌రెడ్డ మృతికి మౌనం పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంగతి మల్లికార్జున్,పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య ,డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు, మండల నాయకులు కటికె జమున, బుడిమే సురేందర్,బత్తిని కుమారస్వామి, గీసపాక కొమురయ్య, గాంధీ కుమారస్వామి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నేరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి,ఆగస్టు 24,ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నేరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు ఆదివారం పెద్ది సమక్షంలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో బిఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరిగిందన్నారు.యువతను మోసం చేసిన పాలకులకు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు.రోడ్లను రద్దుచేసి గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు.రైతుల యూరియా కష్టలను తీర్చాలేని అసమర్థత ప్రభుత్వం అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామల్లో అభివృద్ధి శూన్యమన్నారు.పార్టీలో చేరిన వారు కొల్లూరి రాజు, మాజీ ఉప సర్పంచ్ భట్టు అరుణ రవిలతో పాటు మరికొంతమంది చేరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకినే రాజేశ్వర్, మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, నాయకులు మెరుగు రాంబాబు, కామిశెట్టి ప్రశాంత్, శోభన్‌బాబు, మోర్తాల రాజు, భాషం పోశాలు, తొగరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెం

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న చలో కొత్తగూడెం కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడిదల సమ్మయ్య కోరారు. భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల నుండి 35 శాతం వాటాను కార్మికులకు ప్రకటించి తక్షణమే అందజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు ఆదాయ పని నుంచి మినహాయింపు ఇవ్వాలని నూతన బొగ్గు గనులను చేపట్టడం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని కోరారు. సింగరేణి గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమాలను చేపట్టనున్నట్లు బడితల సమ్మయ్య వెల్లడించారు.

## సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పార్టీకి తీరనిలోటు

రఘునాథపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :



సిపిఐ పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్‌రెడ్డి అనారోగ్యంతో మరణించడం సిపిఐపార్టీకి తీరనిలోటు అని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, సిపిఐ మండలకార్యదర్శి కావటి యాదగిరి అన్నారు. ఆదివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో సిపిఐపార్టీ మండలసహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం అధ్యక్షతన కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి మరణంపట్ల ఏర్పాటు చేసిన సంతాప సభలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పాల్గొని సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసి ప్రజలకోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్పయోధుడు అని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సభ్యులు మడికంటి సోమన్న, దామెర అబ్బయ్య, సాదం అశోక్, పసుల దానియేలు, గొంగళ్ల వెంకటయ్య, నాల్కపల్లి దయాకర్, గుండే సుధాకర్, వేల్పుల ప్రవీణ్, భాషపాక ఏలియా, కందుకూరి శోభన్‌బాబు, బాషపాక లత పాల్గొన్నారు.

## శ్రీ కోదండ రామాలయంలో శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతులు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

కేంద్రంలోని ధరూర్ క్యాంపు శ్రీ కోదండ రామాలయంలో గత పది రోజులుగా ఎంతో వైభవంగా జరుగుతున్న శ్రీమద్ భగవద్గీత శిక్షణ తరగతుల ముగింపు ఉత్సవం ఎంతో ఘనంగా జరి గింది. గాయత్రి పరివార్ నిర్వా హకులు శ్రీ వేముల రాంరెడ్డి భగవద్గీత శ్లోకాలను వాటి తాత్పర్యాలను హృదయాలకు హత్తుకునేలా చెబుతున్న తీరు శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. భగవద్గీత శిక్షణ తరగతుల తో పాటు రామ్ రెడ్డి గారు మరెన్నో విషయాలను ఈ శిక్షణ తరగతులలో కళ్లకు కట్టినట్టు వివరించారు. ఈనాటి కార్యక్రమంలో ఆచార్యులు వేముల రాంరెడ్డి 17వ అధ్యాయం లోని శ్రద్ధా త్రయ విభాగం గురించి చెబుతుంటే, రోతలు మంత్ర ముగ్ధులయి వినడం కనిపించింది. ఈ నాటి కార్య క్రమం లో పూట్కూరి మాధవ రెడ్డి, బోయినపల్లి భరతే శ్వరరావు, ఎల్లాల రాజేశ్వర్ రెడ్డి, కొండపల్లి హరిప్రియ, ఒరుగొండ సునీల, ఏడ పెల్లి దేవారెడ్డి,తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలకి విద్యుత్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి

పులసం.నాగేశ్వరరావు,డి.ఈ విద్యుత్ శాఖ.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** వినాయక చవితి సందర్భంగా ప్రతి వీధిలో వినాయక విగ్రహా లను ఏర్పాటు చేసి ప్రజల అత్యంత భక్తి శ్రద్ధలతో గణనాధుని పూజిస్తారు. ఐదు రోజుల నుండి 11 రోజుల వరకు జరిగే ఈ గణపతి ఉత్స వాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవి వినాయ కుని మండపాలు.విద్యుత్ ను ఉపయోగించి ఈ మండపాలకు రంగురంగుల విద్యుత్ బల్బులతో అలంకరణ చేస్తారు. కొన్నిచోట్ల అనుభవం, లైసెన్స్ లేని ఎలక్ట్రీషియన్ లతో విద్యుత్ వినియోగ పనులు చేస్తుంటారు.ఈ క్రమంలో విద్యుత్ ఘాతం జరిగి ప్రమాదాలు సంభవించిన సంద ర్భాలు చాలా ఉన్నాయి. ఇటువంటి ప్రమా దాలు జరగకుండా నివారించేందుకు ముందస్తు జాగ్రత్తగా ములుగు జిల్లా విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జిల్లా విద్యుత్ శాఖ డిఈ పులసం.నాగేశ్వరరావు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల వద్ద విద్యుత్ వినియోగించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గణపతి మండపాల నిర్వాహకులకు,ప్రైవేట్ ఎలక్ట్రీషి యన్లకు, ప్రజలకు పలు సూచనలు చేశారు. గణపతి మండపాలను విద్యుత్ లైన్ల క్రింద లేదా విద్యుత్ లైన్లకు,ట్రాన్స్ ఫార్మర్లకు దగ్గరగా ఏర్పాటు



చేయవద్దు.మండపాలలో ఎర్త్ ను, ఎంసిబి ని ఏర్పాటు చేయాలి. లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్ ద్వారానే మండపాలలో విద్యుదీకరణ పనులు చేయాలి. విద్యుత్ వైరింగ్‌లో ఎక్కడా జాయింట్లు లేకుండా చూసుకోవాలి. కరెక్ట్ అయిన లోడుకు సరిపోయే రేటెడ్ కేబుల్ వైర్లు, సరైన ఇన్సు లేషన్‌తో ఉపయోగించాలి. విద్యుత్ సర్వీస్ కేబుల్స్ హుకింగ్ చేయవద్దు. గణపతి మండపాలలో ఏర్పాటుచేసిన ఇనుప పైపులకు విద్యుత్ వైర్లు తగలకుండా చూస్తూ దానికి అవసరమైన ఇన్సు లేషన్ పెట్టాలి. గణపతి మండపాల పరిసరాలలో విద్యుత్ త్ వాహక వైర్లు నేలమీద వేయవద్దు. మండపాలకు విద్యుత్ ఏర్పాటు చేసిన క్రమంలో సరైన ఎర్తింగ్‌తో త్రీపిన్ ప్లగ్‌లు ఉపయోగించాలి.మండపాల నిర్మాణంలో ఇనుప పైపులు వాడితే వాటిని ఇన్సులేషన్ పదార్థంతో కవర్ చేయాలి.సర్వీస్ వైరు విద్యుత్ స్తంభానికి అనుసంధానం చేసిన తర్వాత, సంబంధిత లైన్‌మన్, జేఎల్ఎం అనుమతి లేకుండా మార్పులు చేయవద్దు.ఇన్వర్టర్ లేదా జనరేటర్ వాడితే రిటర్న్ కరెంట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అన్ని ఇన్‌స్టలేషన్లకు సరైన ఎర్తింగ్ ఉండేటట్లు సరిచూసుకోవాలి.తడి చేతులతో స్విచ్‌లు,స్విచ్ బోర్డులు లేదా ఏవైనా విద్యుత్ వాహక పరికరాలు ముట్టుకోవద్దు. మండపంలో పిల్లల భద్రత కోసంస్విచ్ బోర్డులను పిల్లలకు అందనంత ఎత్తులో అమర్చాలి.ప్రతి మండపంలో విద్యుత్ వినియోగం, భద్రత జాగ్రత్తలపై అవగాహన పోస్టర్ను ఏర్పాటు చేయాలి.గణపతి మండపాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడానికి ముందు వైరింగ్‌ను సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది పరిశీలించాలి. విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నంబర్ 1912, సంబంధిత స్థానిక విద్యుత్ శాఖ అధికారుల చరవాణి నెంబర్లు ప్రతి మండపం ప్రవేశ ద్వారంలో ఏర్పాటు చేయాలని డిఈ పులుసుం నాగేశ్వరరావు సూచించారు.

# ములుగు జిల్లాలో సైతం రైతులకు తప్పని యూరియా తిప్పల్కు

యూరియా కోసం రైతుల పడిగాపులు

సహకార సంఘాల ముందు బార్లు తీరుతున్న రైతులు

సరిపడ యూరియా సరఫరా చేయాలంటున్న రైతులు

యూరియా కొరత లేదంటున్న జిల్లా వ్యవసాయ అధికారి





**ములుగు, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలో సైతం రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ముందు రైతులు యూరియా కోసం బార్లు తీరినప్పటికీ యూరియా బస్తాలు లభించడం లేదని పేర్కొంటున్నారు. యూరియా బస్తాల కోసం గత వారం రోజుల నుండి రైతులు పడిగాపులు కాస్తున్నప్పటికీ యూరియా బస్తాలు దొరకక పోవడంతో తీవ్ర ఆందోళన చెందు తున్నారు. గత కొద్ది రోజులుగా ములుగు జిల్లాలో గోవిందరావుపేట పసర సహకార సంఘం, మంగపేట, ములుగు, వెంకటాపూర్, మండలం లోని లక్ష్మీదేవిపేట, తాడువాయి, పాలంపేట సహకార సంఘాల ముందు ఉదయం నుండి రైతులు చెప్పులు పెట్టి బారులు తీరి పడిగా పులుకాస్తున్నారు. కాగా రెండు రోజుల క్రితం ఒక్కొక్క సొసైటీకి ఒక లారీ చొప్పున యూరియా బస్తాలు రాగా ఆదివారం రోజు లక్ష్మీదేవి పేట, పాలంపేట, సహకార సంఘాల ముందు యూరియా బస్తాల కోసం క్యూలైన్ కట్టారు. ములుగు జిల్లాలో ఎనిమిది మండలాలలో కలిపి వరి 69,864 ఎకరాలు, మొక్కజొన్న 8511 ఎకరాలు, పత్తి 19,576 ఎకరాలు సాగు చేశారు. అయితే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పత్తి సాగు చేసే రైతులు మొక్కజొన్న సాగు వైపు మొగ్గుచూపుడంతో యూరియా వినియోగం ఎక్కువ అవుతుందని అధికారులు పేర్కొంటు న్నారు. జిల్లా పరిధిలో మల్లూరు, రామప్ప, లక్నవరం, జలాశయాలు ఉండడంతో పాటు కుంటలు చెరువులు అధికంగా ఉండడంతో 90 శాతం మంది రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరి పంట కు యూరియా వినియోగం ఎక్కువ అవుతున్నందున రైతులు యూరియా కోసం ఎగబడుతున్నారు. పిఎసిఎస్ లలో యూరియా లభించకపోవడంతో విదిలేని పరిస్థితిలో రైతులు ఫర్టిలైజర్ షాప్ ల వద్ద ఒక బస్తాకు రూ. 50 నుంచి రూ. 80 వరకు వెచ్చించి యూరియాను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికార యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియాను తీసుకువచ్చి అందజేయాలని జిల్లా రైతాంగం కోరుతున్నారు. రైతులకు సరిపడా యూరియా వస్తుంది జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రైతులకు సరిపడా యూరియా లభిస్తుందని ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ములుగు జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. యూరియా బస్తాల కొరతపై ప్రభాతవార్త ఆయనను వివరణ కోరగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వానకాలం సీజన్లో గత సీజన్ కంటే 500 మెట్రిక్ టన్నుల యూరియా అధికంగా వచ్చిందని తెలిపారు. గత సంవత్సరం 10,120 మెట్రి టన్నులు రాగా ఈ సీజన్లో 10,720 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని అన్నారు. గత వారం రోజులుగా వరంగల్ లారీ అసోసియేషన్ వారి సమస్య కారణంగా ట్రాన్స్పోర్ట్ ఆగిపోవడంతో యూరియా రావడం ఆలస్యమైందని తెలిపారు. ఈ విషయంపై అక్కడి జిల్లా కలెక్టర్, కమిషనర్ ఆఫ్ పోలీసులు స్పందించి లారీ అసోసియేషన్ వారితో మాట్లా డడంతో లారీలు వస్తున్నాయని తెలిపారు. ములుగు జిల్లాకు ఇంకా యూరియా రావాల్సి ఉందని రైతులెవ్వరు కూడా ఇబ్బంది పడకుండా యూరియా అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. అయితే కొంతమంది రైతులు ముందు జాగ్రత్తతో ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మొక్కజొన్న సాగు అధికంగా ఉండడంతో రైతులు యూరియా వినియోగం ఎక్కువ చేస్తున్నారని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**కట్టంగూర్, ఆగస్టు 24, ప్రభాతవార్త,** గణేష్ ఉత్స వాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని అయిటి పాములలో జరిగిన శాంతి సంఘం సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా కట్టంగూర్ పట్టణానికి చెందిన రాజకీయ, విద్య వేత్తలు, పట్టణ పౌరులు మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎస్సై రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశానుసారం గణేష్ మండపాల్లో విద్యుత్ తీగల తో జాగ్రత్త వహించాలని, డీజేలకు పర్మిషన్ లేదని, అలా ఎవరైనా డీజేలు ఏర్పాటు చేసుకుంటే చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. హెచ్చరించారు. గణేష్ నిమజ్జనం రోజున ట్రాఫిక్ జామ్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీ వారిదేనా అన్నారు. గణేష్ మండపాల వద్ద రాత్రి ఎక్కువసేపు స్పీకర్ బాక్సులతో సౌండ్ పొల్యూషన్ ఏర్పాటు చేయకూడదని, ప్రతి గణేష్ మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, లడ్డు, హుండీ బాధ్యత కమిటీ దేనని స్పష్టం చేశారు. గణేష్ మండపంలో అఖండ దీపం ఏర్పాటు చేసిన యెడల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మంటలు మండపానికి అంటు కోకుండా చూడాల్సిన బాధ్యత కమిటీ దేనని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, గణేష్ కమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పశువుల షెడ్డు ప్రారంభం

(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):



మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పనుల జాతర 2025 మొదటి విడతలో మంజూరైన పశువుల షెడ్డు నిర్మాణం పూర్తి చేసిన సందర్భంగా రెండో విడత కార్యక్రమంలో భాగంగా గ్రామ స్పెషల్ అధికారి ఉపాధి హామీ ఏపీఓ మాలోత్ రాజు చేతుల మీదుగా పశువుల షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా సంబంధిత లబ్ధిదారు అమృతమ్మ సంతోషం వ్యక్తం చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మండల ప్రజలు, రైతులు పశువుల షెడ్డు, మేకల షెడ్డు, కోళ్ల షెడ్ల కోసం తమ గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు పెట్టు కోవాలని, ఇలాంటి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## యూరియా దొరకకుండా బీజేపీ బిఆర్‌ఎస్ పార్టీ ల కుట్రలు

రైతుల పాలిట శాపంగా మారిన దుష్టులు,,రైతులను గోసపెడితెపుట్టగతు లు ఉండవు,,కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు పులి గోపాల్ ఆరోపణలు,,



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 24)** యూరియా కొరతని, దుష్ప్రచారం చేసెది బిజెపి,,బి ఆర్ ఎస్ పార్టీలేని కాంగ్రెసు నేత ఆరోపించారు. ములుగు జిల్లా నాయకులు పులిగోపాల్ ఆరోపించారు. మేడారంలో విలేకర్లతో మాట్లాడుతు రైతులకు సకాలంలో కావలసిన ఎరువులను అందించిన ఘనతకాంగ్రెసు ప్రభుత్వానిదె అన్నారు. మండల వ్యాప్తంగా కేంద్రాలను ఏర్పాటుచేసి ప్రారంభ దశలోనె రైతులందరికు ఎరువులను సరఫరా చేశారని ఆవిషయాన్ని బి ఆర్ ఎస్ , బి జె పి నాయకులు గమనించాలని సూచించారు. ఎప్పటికి విషాన్ని చిమ్మడం తప్ప ఏమిలేదన్నారు. బీజేపీ బిఆర్ స్ పార్టీ లు యూరియా విషయం లో డ్రామా లు ఆడుతున్నాయి అని ములుగు జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులి గోపాల్ ఆరోపించారు యూరియా ఇవ్వాల్సిన కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం తో రాష్ట్రము లోని బిఆర్ స్ పార్టీ కుమ్మక్కు అయి ప్రజాప్రభుత్వం ని బదనాం చేయాలి అని చూస్తున్నాయ్ అని ఈ విషయం మన రైతులు అందరు గ్రహించి బీజేపీ బిఆర్ స్ నాయకులను నిలదీయాలి అని మన ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక ఏదో ఒకల ఇబ్బంది చేసి పైశాచిక అనందం పొందాలని చూస్తున్న బీజేపీ బిఆర్ స్ పార్టీ లకు రైతులే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి..

**నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 24** నిడమనూరు మండలంలో గణేష్ నవరాత్రి ఉత్స వాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆదివారం నిడమనూరు ఎస్సై ఉప్పు సురేష్ అన్నారు. ఆయన స్టేషన్ పరిధిలోని గణేష ఉత్సవ శాంతి కమిటీ ఏర్పాటుచేసి సమావేశంలో మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన మరియు నిమజ్జనం కార్యక్రమాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన సూచనలు వివరించారు. శబ్ద కాలుష్యము కలిగించే డీజేలకు పర్మిషన్ లేదని ఎవరైనా శబ్ద కాలుష్యం కలిగించే డీజే ని పెట్టుకుంటే వారి పైన చట్టరీత్యా చట్టపైన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి గణేష్ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మాయంగా, పసర లింగాల రోడ్డు

మెద్దులగూడెం (2/6) కల్వర్ట్ నిర్మాణం చేశారు.
కల్వర్ట్ పై ఐదు సంవత్సరాలుగా బీటీ రోడ్డు మర్చిపోయాన కాంట్రాక్టర్.
కల్వర్ట్ దగ్గర కళ్ళు మూస్తే ప్రాణాలు గాల్లోకేరోడ్డు ను మూసిన మా బీర రొట్ట ను తొలగించాలి
చీకట్లో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి.





**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆదివారం పసర చౌరస్తా నుంచి, భవాని చికెన్ సెంటర్ ఎదురుగా ,పసర లింగాల రహదారి మధ్యలో, గ్రామపంచాయతీ పైపులైన్ రహదారి మధ్యలో ఉండడంతో, గత మూడు సంవత్సరాల నుంచి పలుమార్లు పైప్ లైన్ లీకేజీ అవుతుంది. గ్రామపంచాయతీ శాశ్వత మరమ్మతులు చేయక పోవడంతో, రహదారిపై రాక పోకలు కొన సాగుతూనే ఉన్నాయి. చిన్న చిన్న గుంతగా ఏర్పడి, వాహనాల రాకపోకల వలన రోడ్డు మధ్యలోకి వెడల్పుగా భారీ గుంత గా తయా రైంది. రహదారి వెంట వీధిలైట్లు లేకపోవడంతో, గుంతలో నీరు నిలువ ఉండడంతో, రాత్రి సమయంలో కనపడక ద్విచక్ర వాహనదారులు ఎదురుగా వస్తున్న వాహనదారుల వెల్తుర్లకి కనబడక గుంతలో పడిన సందర్భాలు ఉన్నాయి. అదేవిధంగా పసర మెద్దులగూడెం పోచమ్మ గుడి సమీపంలో ఉన్న కల్వర్ట్(2/6) పరిధిలో ఉన్న కాంట్రాక్టర్ ఐదు సంవత్సరాల క్రితం, కల్వర్ట్ నిర్మాణ పనులు చేసి కల్వర్ట్ మీద బిటి రోడ్డు వెయ్యలేదని మెద్దులగూడెం గ్రామస్తులు అన్నారు. మెద్దులగూడెం రైతులు రాత్రి సమయంలో పొలాల దగ్గరికి వెళ్లే క్రమంలో పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రైతులు కల్వర్ట్ లో ప్రతి సంవత్సరం ఐదు ట్రాక్టర్ల మట్టి పోస్తున్నామని, కల్వర్ట్ పక్కన ఉన్న

సైతులు అన్నారు. గత పది రోజుల క్రితం వర్షాలకి మట్టి కొట్టకపోవడంతో, రహదారి మధ్యలో మూడు భారీగా గుంతలుగా ఏర్పడంతో, ఆటోలు, ద్విచక్ర వాహనదారులు, కారులు, లింగాల నుంచి వచ్చే వాహనదారులు వాహన దారులకి టర్నింగ్ పాయింట్ ఉండడంతో,ఆ సమీపంలో ఉన్న కల్వర్ట్, దగ్గరికి వచ్చేదాకా కనిపించక పోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయి. అలాగే పసర కి ఐదో కిలోమీటర్ నుండి లింగాల వరకు రోడ్డుకి ఇరువైపులా భారీగా (మా బీర రొట్ట) పెరగడంతో, రొట్టలో నుంచి సడన్ గా రోడ్డు మీదికి అటవీ జంతువులు (అటవీ దున్నలు) వచ్చాయని, అవి వెళ్లే దాకా ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఉన్నామని, లింగాల నుంచి వస్తున్న టాటా మ్యాజిక్ లో వస్తున్న ప్రయాణికులు, అన్నారు. గతంలో కూడా ఎదురై ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. లింగాల, బోల్లెపల్లి అల్లిగూడెం, పోసాపురం, నర్సాపూర్, బంధాల, ఒడ్డుగూడెం,కొడిశెల, గ్రామాల ప్రజలు పసర కి రావాలంటే, రోడ్డుకి ఇరువైపులా పెరిగిన మా బీర రొట్టను చూసి అటవీ జంతువులు దాడి చేస్తాయని భయంతో,భయభ్రాంతులకు గురవు తున్నారు. అలాగే ఒడ్డుగూడెం గ్రామం దాటిన తర్వాత 15వ కిలోమీటర్, కొడిసెల ( 17/6) పరిధిలో పెద్ద పెద్ద గాడాలు ఏర్పడడంతో, గత

వారం రోజుల క్రితం పసర నుంచి లింగాలకు వెళ్తున్న డీసీఎం గాడాల మధ్య దిగబడి మూడు రోజులుగా అదే రహదారిపై ఉందని, ఆ పరిధిలో వాహనాలు కార్లు, ఆటోలు, టాటా మ్యాజిక్కులు, చాలాసార్లు దిగబడ్డాయని లింగాల గ్రామస్తులు అన్నారు. కాంట్రాక్టర్ అశ్రద్ధ పనుల వలన, మూల మలుపు లలో సూచిక బోర్డులు లేకపోవడం, టర్నింగ్ పాయింట్లలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో, తరచుగా యాక్సిడెంట్లు జరుగు తున్నాయని కొడిశెల, ఒడ్డుగూడెం గ్రామస్తులు అన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం పనులు వలన పూర్తిస్థాయిలో నాణ్యత లేకపోవడం వలన, దీంతోపసర లింగాల రోడ్డు మొత్తం గుంతల మయం కావడంతో, వాహనదారులు భయ పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఖమ్మం,ఇల్లందు, గుండాల, ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. వెంటనే,పసర లింగాల రహదారిని ఆర్అండ్‌బి అధికారులు మరమ్మతు పనులు చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా మా బీర రొట్టను తొలగించాలని, మూల మలుపులలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఒడ్డుగూడెం, కొడిశాల,లింగాల గ్రామస్తులు కోరుతున్నారు.




## యువత సన్మార్గంలో నడవాలి

పసర ఎస్.ఐ. అచ్చు కమలాకర్.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** యువత చెడు వ్యసనాలు, బెట్టింగులకు దూరంగా, ఉంటూ వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా సన్మార్గంలో నడవాలని, ఎస్ ఐ అచ్చు కమలాకర్ సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యం లో చల్వాయి, పసర నాగారం, ఇప్పలగడ్డ, రాఘవపట్నం, గ్రామాలలో యువతకు వాలీబాల్ కిట్ లను ఎస్ఐ కమలాకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. గ్రామాలలో యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, చెడు మార్గంలో ప్రయాణించకుండా క్రీడలను కెరీర్ ఎంచుకొని ముందుకు సాగాలని తెలిపారు. గ్రామంలోని యువతను క్రీడలు పట్ల ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు

పసర ఎస్సై అచ్చు కమలాకర్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** కాలేజీ విద్యార్థులు సీనియర్లు, జూనియర్లు అనిర్యాగింగ్ కు పాల్పడి కేసులు నమోదైతే, మంచి భవిష్యత్తును కోల్పోతారని, యువత మత్తు పదార్థాలపై,చెడు వ్యసనాలపై ఆకర్షితులు కావద్దని పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు. ఈసందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ,కాలేజీలో చదువు కునే సమయంలో సీనియర్లు,జూనియర్లు అని ర్యాగింగ్ చేసుకోరాదని, అలాగే యువత గంజాయి వైపు మొగ్గు చూపరాదని, మత్తు పదార్థాలకు బానిస కాకూడదని మంచిగా చదువుకొని, తల్లిదండ్రులకు పాఠ్యాంశాలు చెప్పే ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిస అవడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తుతాయని అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం తెచ్చుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరినారు. ఒకవేళ యువత ర్యాగింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# మేడారం రైతులకు పంటనష్ట పరిహారంపై నిర్లక్షమెందుకో,,?

జాతర పరంగ నష్టపోయిన రైతులకు ఎకరానికి యాభై వేలు ఇవ్వాలె,
రెండు వేల ఎకరాలదాక పం ట నష్టం జరిగే,,
పాలకుల నిర్లక్షంపై నిరసన తెలిపిన రైతులు,
రైతులుఆధ్వర్యంలోరామ సహాయం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్.

**మేడారం ప్రభాతవార్త ఆగష్టు 24)** మేడారంలో జరిగె మహాజాతర పరంగా పంటనష్టం పై పాలకులకు నిర్లక్షం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. మేడారం, ఊరట్టం, కొత్తూరు, రెడ్డిగూడెం,కన్నెపల్లి గ్రామాలకు చెందిన రైతులు ఆదివారం మేడారంలో సమావేశమై మాట్లాడారు. మొదటుగా తాము చేపట్టబోయే కార్యాచరనపై చర్చించారు.మాజి జెడ్పి టిసి ఈసందర్బంగా మాట్లాడుతు మండల అధ్యక్షులు దండుగుల మల్లన్న ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ..నాలుగు గ్రామ పంచా యతీల రైతుల సమావేశంఏర్పాటు చేయడం జరిగింది,ఇట్టి కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాలుగు గ్రామ పంచాయతీల రైతులు ఖరీఫ్ సీజన్ లో వరదలకు గురవుతూ, రబీ సీజన్ లో జాతర సందర్భంగా 2వ పంటకూడా నష్టపో తున్నారన్నారుపంట నష్టపోవడమే కాకుండా అదనంగా జాతర కోసం పార్కింగ్ లు ఏర్పాటు చేయడం వల్ల వరాలు లేకుండా నెట్టడం వల్ల అదనంగా 15 నుండి 20 వేల రూపాయల వరకు నష్టపోవడం జరుగుతుంది. ఇదే కాకుండా జాతరకు వచ్చే భక్తులు వాడి పడేసిన ప్లాస్టిక్ వస్తువులు మరియు తాగి పడేసిన గాజు సీసాలు వాహనాల టైర్ల కింద పడి పగలడం మూలంగా రైతులకు నాట్లు వేసే మహిళలకి గాయాలు అవడం జరుగుతుందన్నారు.కాబట్టి స్థానిక రైతులకు ప్రభుత్వం ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది. తేదీ: 30/08/2025 శనివారం రోజున కమిటీ ఎన్నిక.ఉంటుందని తెలిపారు



మేడారం జాతర ప్రాంతంలో పంట నష్టపోతున్న మేడారం, ఊరట్టం, నార్లపూర్, వెంగలాపూర్ పంటలు నష్టపోయే రైతులు, మేడారం గ్రామంలో జరిగే సమావేశానికి హాజరయి కమిటీ ఎన్నికను విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో మేడారం సర్పంచ్ చిడం బాబురావు, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, నార్లపూర్ సర్పంచ్ సిద్దబోయిన చిన్నక్క శివరాజ్, వెంగళాపూర్ సర్పంచ్ గద్దం అరుణ, ఊరట్టం మాజీ ఎంపిటిసి సోలం వెంకటేశ్వర్లు, నార్లపూర్ ఎంపిటిసి కుక్కల శ్రీనివాస్, నార్లపూర్ ఉప సర్పంచ్ అజ్మీర రతన్ సింగ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జిడి బాబురావు, గ్రామ కమిటీ అధ్యక్షులు కాయం ఎల్లయ్య, ఆలం సమ్మారావు, గోపాలపురం సతీష్ చారి, ఆలం కృష్ణార్జున, చిర సంజీవ్ రెడ్డి, వల్లేపు సారన్న, చర్ప చంద్ర శేఖర్, నీలం రాములు, గజ్జెల రాంబాబు, గజ్జెల నర్సయ్య, లకావత్ చంద్రు, నల్లమొక్క లక్ష్మీ సమ్మయ్య, మొక్క భాస్కర్,మండల యూత్ అధ్యకుడు కోట సురేష్, కోయిలకుంట్ల ప్రసాద్, సంకే ప్రణయ్, ఎనగంటి సూర్య, ఒగులబోయిన సహోదర, జెజ్జరి నవీన్.దేవులపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లింగమయ్య బోనాలు

**డిండి, ఆగష్టు 24, ప్రభాతవార్త,**

మండల కేంద్రంలోని దయానంద లింగమయ్య స్వామి బోనాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద నైవేద్యం సమర్పించి, బోనాలతో మహిళలు అలంకారప్రాయంతో బోన మెత్తుకొని ఊరేగింపుగా లింగమయ్య స్వామికి మొక్కు సమర్పించు కున్నారు ఈ సందర్భంగా తమ పిల్ల పాపలను కుటుంబాలను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా యాదవులు హుజూర్ నగర్ కళాబృందంచే కళాకారులతో చూడముచ్చటగా చూపరులను ఆకట్టుకునే విధంగా వారి నృత్యాలను భక్తులు తిలకించారు. బొడ్రాయి దగ్గర నూతన వస్త్రాలంకరణ బోనాల సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు ఎంతో కన్నుల విందుగా నిర్వహించారు. డిండి గ్రామ పురవీధుల్లో ఎడ్లబండ్లతో, డబ్బులు, మేళతాళాల మధ్య అంగరంగ వైభవంగా బొడ్రాయి నుంచి బోనం ఎత్తుకొని దయానంద లింగమయ్య గుడి వరకు భక్తులు చేరుకొని మొక్కులు సమర్పించుకున్నారు. దయానంద లింగమయ్య బోనాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గొడుగు తిరుపతయ్య, గొడుగు రాజు, గొడుగు శ్రీశైలం, వావిళ్ళ అంజి, వావిళ్ల రేణయ్య, కుందేళ్ళ తిరుపతయ్య, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ ఢీకొని , పాడి గేదె మృతి.

లారీని అదుపులో తీసుకున్న పసర ఎస్. ఐ.

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండల కేంద్రంలో లారీ ఆఫీస్ సమీపంలో, ఆదివారం ఇసుక లారీ ఢీకొని పాడి గేద అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన గోవిందరావుపేట గ్రామానికి చెందిన బొంగులూరి సంజీవ్, పాడి గేద ని గ్రామస్తులు గుర్తించారు. పసర వైపు వెళ్లే , లారీ అతివేగంతో వచ్చి పాడి గేదెను తాకటంతో, బలమైన గాయం అయ్యి కుప్పకూలిపోవడంతో, అటువైపు వెళుతున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్. ఐ.కమలాకర్ తన సిబ్బందిని పంపించి, లారీని అదుపులోకి తీసు కున్నారు, పాడి గేదెని, పంచనామా జరిపించి , కేసు నమోదు చేశారని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో,



ఏఎస్ఐ నరోత్తం రెడ్డి, కానిస్టేబుళ్లు, శ్రీనివాస్ సోమేశ్వర్ పాల్గొన్నారు,

## ఉచిత వైద్య శిబిరాలు సమాజానికి మేలు

*పరకాల ఆగస్ట్ 24 (ప్రభాత వార్త)*

ఉచిత వైద్య శిబిరాలు సమాజానికి మేలు చేసే ప్రజాహిత కార్యక్రమాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం నిర్వహించిన దొమ్మాటి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.ఆదివారం పరకాల మండలం మల్లక్క పేట గ్రామంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. తొలిత మల్లక్కపేట ఆర్చ్ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. వైద్య సిబ్బందిని శాలువాతో ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం అని,ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విధంగా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం సమాజానికి మేలు చేస్తుందన్నారు.పుట్టిన గడ్డకు సేవ చేయాలనే సంకల్పంతో వైద్య శిబిరం




నిర్వహించిన దొమ్మాటి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు.వైద్యులు,సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, రోగులకు అవసరమైన మందులు, పరీక్షలు, వైద్య సలహాలు సమగ్రంగా అందించాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యపాత్ర పోషిస్తాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగివ్వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు.కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ శిబిరంలో వివిధ విభాగాల నిపుణ వైద్యులు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మల్లక్కపేట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి



*పరకాల ఆగస్ట్ 24 (ప్రభాత వార్త)*

బిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ గ్రామ సన్నాహక సమావేశాలు మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని లక్షీ ్మపురం, వెంకటాపురం, హైబోత్ పల్లి గ్రామాలలో బిఆర్ఎస్ సమన్వయ కమిటీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజలలో బిఆర్ఎస్ కున్న అభిమానాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి మనలో మనకు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకొని అతడికి ప్రతి ఒక్కరం సహకరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా లక్షీ ్మపురంలో యువ నాయకుడు పల్లె బోయిన రాజును గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టాలని తీర్మానించారు. యువ నాయకుడిని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడంతో మండల యూత్ అధ్యక్షుడు సనత్ కుమార్ పటేల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పరకాల పిఎసిఎస్ చైర్మన్ నాగయ్య, సమన్వయ కమిటీ సభ్యులు ఆముదలపెల్లి అశోక్, గురిజపల్లి ప్రకాష్ రావు, గంట సమ్మిరెడ్డి,కోరే రమేష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు శాతరాశి సనత్ పటేల్,మండల యూత్ ప్రధానకార్యదర్శి పల్లెబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ గా వరంగల్ జిల్లా జట్టు

*ప్రభాతవార్త సుబేదారి:*

ఆదివారం రోజు సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా రంగారెడ్డి జిల్లాల మధ్య జరిగిన హోరహోరి మ్యాచ్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. 71వ సీనియర్ అంతర్ జిల్లాల టోర్నమెంట్ కొమురం భీం జిల్లా గోలేటి టౌన్ షిప్ లో నిర్వహించిన క్రీడోత్సవాలను అత్యంత ఘనంగా అదిలాబాద్ జిల్లా అసోసియేషన్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవా లక్షి ్మ తో పాటు బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాధ్యులు శ్రీనివాసరావు రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బంగారు స్వామి ప్రధాన కార్యదర్శి రమణ తోపాటు రాష్ట్ర బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ బాధ్యతలు పాల్గొన్నారు రెండు రోజులుగా నిర్వహించిన బాల్



బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా తమ ప్రతిభను కనబరుస్తూ అపజయం అనేది లేకుండా ఫైనల్ లో రంగారెడ్డి పై విజయ దుందుభి మోగించి రాష్ట్రంలో ఛాంపియన్ గా అవతరించిన తీరును ఉమ్మడి వరంగల్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రవీంద్ర కుమార్ ప్రధాన కార్యదర్శి బి వీరన్న తోపాటు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ బాధ్యులు క్రీడాకారులు క్రీడాభిమానులు ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టును అభినందించారు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

*పరకాల ఆగస్ట్ 24 (ప్రభాత వార్త*

)మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని,మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డిఅన్నారు.ఆదివారం ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామంలో ఎంపీ నిధులతో 2024!!25 రూ 20లక్షలతో చేపట్టిన మహిళా కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణమునకు వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...మహిళల సంక్షేమం, సాధికారత కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందన్నారు.మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.మహిళలు అభివృద్ధి సాధించేందుకే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మహిళా డైరీ, తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆలోచనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు.మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే లక్ష ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు

## గొర్ల కాపరుల సమస్యలు పరి ష్కరించాలి

ఐనవోలు,ప్రభాతవార్త మేకల పెంపకం దారులు ఎదుర్కొంటున్న సమస్యలు ప రిష్కరించాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం హ నుమకొండ జిల్లా ప్రధాన కార్య దర్శి కాడబోయిన లింగయ్య అన్నారు.ఆదివారం ఒంటిమామిడిపల్లిలో గొర్ల కా పరుల సమస్యలపై సర్వే నిర్వ హించారు.ఈ మేరకు గొర్ల కాప రులు అనేక సమస్యలు సర్వే దృష్టికి తీసుకు వచ్చారు.ప్రధా నంగా గొర్లు మేకలకు వస్తున్న వివిధ రోగాలకు మందులు ప్ర భుత్వం నుండి రావడం లేద న్నారు.ఈ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నాటి నుండి నట్టల మందు పంపిణీ చేయ లేదని ఈ మధ్యకాలంలో వ చ్చిన బ్లూటంగ్ ఇంజక్షన్లు మా గ్రామానికి రాలేదని గొర్రెలు మే కలకు మేత కోసం గొర్ల కాపలా అనేక ఇబ్బందులు పడుతు న్నారని కుక్కల దాడిలో గోర్లు చనిపోతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగ య్య మాట్లాడుతూ గొర్ల కాప రులు



తరతరాలుగా వృత్తినే నమ్ముకుని ఆధారపడి తన కుటుంబాన్ని పోషించుకుంటు న్నారన్నారు.ఎన్నికల ముందు గొర్ల కాపరుల ఓట్ల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి ఎన్నిక ల తర్వాత ఆ సంక్షేమ పథకాల అమలు చేయడంలో నిరక్ష ్యం చేస్తున్నారన్నారు.గొర్లు మేకల కు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిం చాలని ప్రమాదవశాత్తు మర ణించిన గొర్ల కాపరులకు 50 వేల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, గొర్ల మేకలకు వస్తున్న రోగా లకు ఉచితంగా అన్ని రకాల మందులు పంపించాలని డిమాండ్ చేశారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు త్రినేత్రం ఎస్సై ముత్యం

*రాయపర్తి ప్రభాతవార్త*

ఆగస్టు 24మన గ్రామంలో శాంతి భద్రతలు మెరుగుపరచడమే సీసీ కెమెరాల ఏర్పాటు అని స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు మన గ్రామానికి కంటి చూసే కంటిని అందిస్తాయి. చోరీలు,దొంగతనాలు, ఇతర నేరాలను నిరోధించడంలో సహాయపడతాయి.రహదారులపై ట్రాఫిక్ పర్యవేక్షణకి ఉపయుక్తంఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే గుర్తించవచ్చు,పిల్లల భద్రత, మహిళల రక్షణకు ఇది ఒక రక్షణ కవచం లాంటిది.పోలీసుశాఖ తరపున మేము గ్రామానికి సాంకేతిక సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. అయితే, దీనికోసం మీ ఐక్యత, అభినందన, మరియు ఆర్థిక సహకారం కూడా అవసరం... మీ అందరి సహకారంతో ఈ గ్రామంలో 2,00,000/ లక్షల రూపాయలు దాతలు అందించారు. ప్రధాన కూడళ్లలో, దేవాలయాల వద్ద, పాఠశాలల దగ్గర, బస్ స్టాప్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. కెమెరాలు నిత్యం పనిచేస్తున్నాయో లేదో ప్రతి వారంసారి చెక్ చేయాలి. అవసరమైతే గ్రామస్థుల కంట్రిబ్యూషన్ ద్వారా నిధులు సేకరించవచ్చు,ఈ కార్యక్రమం సఫలమవ్వాలంటే మీరు అందరూ కలిసి సహకరించాలి. గ్రామ భద్రత మన బాధ్యత. ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజల భాగస్వామ్యం వల్లే నేరాల రహిత గ్రామాన్ని నిర్మించగలం. మన గ్రామం సురక్షి తంగా ఉండాలని ప్రతి ఒక్కరికి అభిలాష ఉంటుంది.అందుకే, ఈ సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. మీ నుంచి వస్తున్న ప్రతీ సహకారం మన భద్రత కోసం ఒక అడుగు ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, దాతలు, యువకులు, మహిళలు, పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను తప్పుదోవ పట్టించేందుకు యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

*రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 24*



రాయపర్తి మండలం, తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు పిఎసిఎస్ డైరెక్టర్ దొంతరబోయిన యాదగిరి ఇంట్లో 26 యూరియా బస్తాలను స్వాధీనం చేసుకున్న మండల వ్యవసాయాధికారి (తివీ) వీరభద్రం మరియు తినివీ కావ్య గారుగ్రామంలో ఉన్న రైతులందరికీ యూరియా పంపిణీ చేస్తామని టోకెన్ నెంబర్లు ఇచ్చి, ఉదయం 4 గంటల నుండి క్యూలో ఉన్న ప్రజలను ఏమార్చి ,యూరియాను పక్కదారి పట్టించిన గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని బదనాం చేసే పనిగా ఉన్న ఇలాంటి వాళ్లను వారి ఇంటి దగ్గరికి వెళ్లి నిలదీసిన తిరుమలాయపల్లి మరియు గన్నారం ,టీకే తండా గ్రామ రైతులు, ఇలాంటి చర్యలు మరల పునరావృతం కాకుండా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు

## అప్రజాస్వామిక చర్యలను, అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

*ఆగస్టు 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను హత్య చేస్తూ, ఆదివాసీల హక్కులను కాలరాస్తూ, అడవి సంపదను కార్పొరేట్ పెట్టుబడి దారి వర్గాలకు కట్టబెడుతున్న చర్యలను నిరసిస్తూ నేడు వరంగల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో రాష్ట్రం లోని వివిధ ఆదివాసి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడమే కాకుండా, నిన్న రాత్రి నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాల నాయకులను ప్రజాస్వామికంగా అక్రమ అరెస్టులకు పాల్పడటాన్ని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన ప్రజాసంఘాల నాయకులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ప్రాగ్భలాలు పలికి, నేడు పౌరుల ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛను హరిచివేయడమే కాకుండా అక్రమ నిర్బంధాలకు, అరెస్టులకు పాల్పడటం చాలా దుర్మార్గపూరితమైన చర్యలని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామిక చర్యలపై ప్రజలంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులు అందించాలి

### తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్

ప్రభాత వార్త ఎల్కతుర్తి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎరువులు అందించాలి అని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లాల అధ్యక్షుడు హింగె భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. రైతుల కోసం పని చేసే ప్రభుత్వం తమదని గొప్పలు చెప్పిఇప్పుడు రైతుల పట్ల బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉదాసీ నంగా వ్యవహరించడం సరికాదని వెల్లడించారు. యూరియా కోసం రైతులు క్షేత్రస్థాయిలో పడుతున్న అరిగోసలు చూసి కూడాసంబంధిత శాఖ మంత్రి బాధ్యతారహితంగా మాట్లాడారని అన్నారు రైతుల విషయలో , రైతుల పక్షాన తెలంగాణ రైతు రక్షణ సమితి పోరాడు తుందని స్పష్టం చేశారు. అన్నదాతకు అందించాల్సి న ఎరువుల పైన మంత్రులు, ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు ప్రభు త్వంపైన పార్టీపైన రైతుల విశ్వాసం తగ్గుతున్నదని ఈ సందర్భంగా అన్నారు వెంటనే రైతులకు ఎరువుల అందించాలని సందర్భంగా అన్నారు.

## కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డికి అశ్రునివాలి

ప్రభాత వార్త ఏల్క్ తుర్తి



భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి సీపీఐ మండల సమితి ఘనంగా నివాళులర్పించి జోహార్లు తెలిపింది మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి తమ తండ్రి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ప్రభావితమై కర్నూల్ విద్యాభ్యాసం చేస్తూనె కమ్యూనిస్టు భావజాలంతో పార్టీ కార్యకర్తలు కొనసాగించారు ఆ తదుపరి పార్టీ ఆదేశాల మేరకు విద్యార్థులను కూడగట్టేందుకు ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీ నందు ఎల్.ఎల్.బి లో చేరి లా పూర్తి చేశాడు రాష్ట్రవ్యాప్తగా విద్యార్థి ఉద్యమానికి బాటలు వేశాడు పార్టీలో అంచలంచెలుగా ఎదుగుతూ సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ నుండి ఎన్నికై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనిని సాధించిన ఘనత సుధాకర్ రెడ్డి ది అన్నారు సరళీకృత ఆర్థిక విధానాల అలుపెరుగని పోరాటాలకు నాయకత్వం వహించి కార్యకర్తలు స్మరించుకున్నారు ఈ సందర్భంగా ఆయనను గుర్తు చేస్తూ ఆయనకు సిపిఐ నాయకులు ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి మద్రి.విజయ్ గ్రామ కార్యదర్శి వేముల కృష్ణకర్ సీపీఐ మండల సమితి సభ్యులు తండ మొండయ్య యంజాల పోచయ్య ఎర్ర ప్రకాష్ బాషిక ఐలయ్య తులసి రామ్ కుక్క మూడు రాజేష్ భవన నిర్మాణ కూలీల సంఘం మండల అధ్యక్షులు రేణికుంట్ల సాంబయ్య ఆటో కార్మిక నాయకులు శనిగరపు రాజయ్య కోరి బిక్షపతి తూర్పాటి శ్రీనివాస్ ఆటో కార్మికులు అజయ్ కోటి మహమ్మద్ సుకుర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ ఫలితాలు వెల్లడి

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీ మొదటి మూడవ, ఐదవ(1,3,5) మిగిలిపోయిన ( బ్యాక్ లాక్) పరీక్షల ఫలితాలను ఆదివారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 1057మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 1014, మంది విద్యార్థులు పరీక్ష రాయగా 355మంది పరీక్షలో పాసయ్యారని మొత్తం 35ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి సుధీర్, డాక్టర్ గిరిప్రసాద్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ నహీదాపర్వీన్, డాక్టర్ జితేందర్, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు తప్పని.. యూరియా తిప్పలు...

**-వేకువ జామునే రైతు వేదిక వద్ద బారులు తీరిన రైతులు**

**-లైన్లో చేరిన పట్టాదారు పాస్ పుస్తకాలు**

**అన్నదాతలకు అరిగోస తప్పడం**

**లేదంటూ పలువురు రైతుల ఆవేదన**

**-వరంగల్ జిల్లా పర్వతగిరి మండల**

**వ్యాప్తంగా తీవ్ర యూరియా కొరత**

**-అధికార పార్టీ పూర్తి వైఫల్యం అంటూ ఎద్దేవా చేసిన**

**మాడుగుల రాజు మాజీ ఎంపీటీసీ**

పర్వతగిరి, ఆగష్టు 24, ప్రభాతవార్త



అధికార పార్టీ నాయకుల ప్రగడ్బాలు, అధికారుల నిరక్ష ్యల్ల కారణంగా రైతులకు ఈ యూరియా తిప్పలు తప్పడం లేదని చెప్పడానికి ప్రత్యక్ష సాక్ష ్యమే వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద పట్టాదారు పాస్ పుస్తకాల లైన్ చూస్తే అర్థమవుతుంది. గత పది సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక యూరియా కొరత ఏర్పడుతుందంటే ప్రభుత్వం నిరక్ష ్యప్ల వైఖరి అద్దం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్వతగిరి మండలంలో వారానికి ఒక్కసారైనా రైతులకు సరిపడా యూరియా నిల్వలు లేకుండా చేస్తున్నారని అధికారులపై ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశార గత ప్రభుత్వంలో లేని యూరియా కొరత ఈ ప్రభుత్వంలోనే ఎలా ఏర్పడుతుందని ఇది ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శమని అన్నారు. సామాన్య రైతాంగానికి యూరియా కష్టాలు తప్ప.. కాంగ్రెస్ పార్టీ నాయకులకు యూరియా టోకెన్లు వ్యవసాయ అధికారులు ఇళ్లల్లోకి వెళ్లి ఇస్తున్నారని ఇదేం పద్ధతిని ఆరోపించారు. వచ్చేది 400 బస్తాలు అయితే రైతులు తిండిమాని చంటి పిల్లలతో వేకువజామునే వందలాది మంది రైతు వేదికల వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు పడుతున్న దీనస్థితి అర్థం కావడం లేదా అని మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోటోలకు పోజులే తప్ప.. రైతులకు, ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని ఈ రెండు సంవత్సరాల కాలంలో చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**-రైతులను గోసపెడుతున్న ప్రభుత్వం....**

గతంలో ఎన్నడూ లేనంతగా రైతులు యూరియా కోసం ప్రతిరోజు ఎప్పుడు ఎప్పుడు వస్తుందో అంటూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్న యూరియా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్ కి చెబుతే యూరియా బస్తాలు పొలం కాడికి వచ్చేవని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుల దీన పరిస్థితిలోకి వెళ్లిపోయిందని ఆనాటి రోజులు తెస్తానని చెప్పిన సీఎం నేడు కండ్లకు కనపడేలా తెచ్చాడని ఎద్దేవా చేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఎంబీఏ ఎంట్రెన్స్ పరీక్ష ప్రశాంతం

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :

యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రాంతీయ అధ్యయనకేంద్రం ఆర్ట్స్ కళాశాలలో ఎంబీఏ ఎంట్రన్స్ ఎగ్జామ్ జరిగినట్లు యూనివర్సిటీలో ఎంబీఏ చేయడానికి ప్రత్యేక ఎంట్రన్స్ అబ్జర్వర్లుగా ప్రొఫెసర్ పి.వెంకటరమణ హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి పరీక్షల సమన్వయకులు డాక్టర్ శ్రీదేవి తెలిపారు. దూరవిద్య అందిస్తున్న గొప్పఅవకాశం అని ఎంబీఏలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ డిగ్రీ లెవెల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో విద్యకు దూరమైన వాళ్లకు మంచి విద్యా ప్రమాణాలతో మీకు దగ్గర్లోని అధ్యయన కేంద్రాల ద్వారా విద్యను అందిస్తుందని దీని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. మరో పర్యవేక్షకులు ప్రొఫెసర్ వై.వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు సకాలంలో ప్రవేశాలు, పరీక్షల నిర్వహణ, సర్టిఫికెట్స్ ప్రధానం దేశంలోనే డిజిటలైజేషన్ కార్యాలయాల ద్వారా యూనివర్సిటీ విద్యార్థులకు సేవలందిస్తుందని తెలిపారు. కెప్టెన్ డాక్టర్ ఎం.సదానందం, రవీందర్, రాజు పాల్గొన్నారు.




## వరంగల్ డిఇఓగా రంగయ్య నాయుడు

**ఉపాధ్యాయుల సమస్యల పై దృష్టి సారించాలి**

**నూతన డి.ఇ.ఒ కు టి.ఎస్.యు.టి.ఎఫ్ నాయకుల శుభాకాంక్షలు**

వరంగల్ బ్యూరో ప్రభాతవార్త



వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా (డి ఇ ఓ)గా రంగయ్య నాయుడు ను ప్రభుత్వం నియమించింది. ఆదివారం నూతనంగా వరంగల్ జిల్లా విద్యా శాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన రంగయ్య నాయుడుకు టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ మాట్లాడుతూ గతంలో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సుహృద్భావ వాతావరణంలో జిల్లా విద్యా శాఖ పటిష్టతకు టి.ఎస్.యు.టి..ఎఫ్ జిల్లా శాఖ నుండి పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు. గతంలో డి ఈ ఓ గా పనిచేసిన జ్ఞానేశ్వర్ పై పలువారోపణలు రావడంతో ఆయనను తప్పించి రంగయ్య నాయుడుకి డీఈవోగా బాధ్యతలు అప్పగించారు ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి సి. సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మేకిరి దామోదర్, కోశాధికారి ఎస్.ఎ.రవూఫ్, కార్యదర్శులు నామోజు శ్రీనివాస్, జి.విజయ్, పోశాల కుమారస్వామి, టి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఆగని అక్రమ మొరం రవాణా

నడికూడ, ఆగష్టు 24, ప్రభాతవార్త:

నడికుడ మండలంలో అక్రమ మొరం రవాణా ఆగడం లేదు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకుల అండదండలతో అక్రమ మొరం రవాణా జరిగిందని ఆరోపించిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొందరు కాంగ్రెస్ నేతలే ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారనే విమర్శలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల పేరుతో రవాణా సాగిస్తూ కొందరు ప్రైవేట్ అవసరాలకు అక్రమ రవాణా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.గత నెల రోజులుగా ఈ అక్రమ రవాణా మండలంలో అక్కడక్కడా గ్రామాల్లో సాగుతూనే ఉండగా గ్రామాల్లో గ్రామస్థులు అడ్డుకున్న సందర్భాలు ఉంటున్నాయి. కొందరు అధికార పార్టీ కి చెందిన నాయకుల అండతో అక్రమ మొరం రవాణా జరుగుతుండగా దానికి అధికారులు కూడా సపోర్ట్ చేస్తూ చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆదివారం మండల కేంద్రంలోని గుట్ట నుండి కొందరు అక్రమార్కులు అక్రమంగా రవాణా సాగిస్తుండగా గ్రామంలోని కొందరు అడ్డుకున్నట్టు సమాచారం.



# మట్టి వినాయకులను పూజిద్దాం

**- పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, వినాయక చవితి పండుగ సందర్భంగా పూజలకు మట్టి వినాయక ప్రతిమలను వినియోగించి జలకాలుష్య నివారణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా పిలుపునిచ్చారు.ఆదివారం వరంగల్ ఉమ్మడి జిల్లాపొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ అధికారి సునీత ఆధ్వర్యంలో బీసీ సంక్షేమశాఖ సహకారంతో జిల్లాకు సరఫరా చేసిన రెండువేల వినాయక మట్టి ప్రతిమలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నామన్నారు. పాలకుర్తిలో 300, స్టేషన్‌ఘన్పూర్‌లో 500, కలెక్టర్ కార్యాలయంలో 200, మిగతా ప్రతిమలను జనగామ మున్సిపాలిటీ నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ ఆధ్వర్యంలో 1000 వినాయక ప్రతిమలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. వివిధ రంగుల వినాయక ప్రతిమల ద్వారా వివిధ విషరసాయనాల వలన జలాన్ని శుద్ధిచేసే నీటిలోని క్రిమికీటకాలు చనిపోయే ప్రమాదం ఉన్నందున విధిగా మట్టి ప్రతిమలను వినియోగించి జలకాలుష్య నివారణకు కృషి చేద్దామన్నారు.

## జనగామ వార్త

## సిద్దేశ్వరాలయం ఎదుట మూడోరోజు అర్చకుల నిరసన



బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త : బచ్చన్నపేట మండలంలోని కొడవటూరులోని సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో మాజీ అర్చకులు కుటుంబసభ్యులు నిరసన కార్యక్రమాలు చేపట్టి ఆదివారం నాటికి మూడో రోజుకు చేరాయి. ఈసందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి అర్చకులు సంగమేశ్వర్ కుటుంబం ఆలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. తమ కుటుంబంలో సైతం ఆలయంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు కోరారు. తమ సమస్యపరిష్కారం అయ్యే వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి తమ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. మఠం ఓంకార్, మఠం నందీశ్వర్, చంద్రప్రకాష్, చరణ్‌కుమార్, కిషోర్, కోటేశ్వర్, సాయి, మహేష్, సంగమేశ్వర్, జగన్మాత, లీల, రేణుక, అంబిక, అనసూయమ్మ పాల్గొన్నారు.

## జనగామ పట్టణ కురుమ సంఘం ఏకగ్రీవం

**- పట్టణ అధ్యక్షులుగా బాల్దే మల్లేశం**

**- కార్యదర్శిగా జూకంటి శ్రీశైలం**

**- కోశాధికారిగా కేమిడీ ఉపేందర్**



జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త : జనగామ పట్టణంలోని శ్రీ బీరప్పస్వామి దేవాలయంలో జనగామ కురుమసంఘం గౌరవ అధ్యక్షులు మోటే లింగయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్, జిల్లా అధ్యక్షులు కంచె రాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ అధ్యక్షులుగా బాల్దే మల్లేశం, కార్యదర్శిగా జూకంటి శ్రీశైలం, కోశాధికారిగా కేమిడీ ఉపేందర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు బాల్దే మల్లేశం మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో శ్రీ బీరప్పస్వామి దేవాలయం నిర్మాణం పూర్తిచేసి, బీరప్పస్వామి పండగ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దకురుమలు మోటే పర్వతాలు, మోటే శ్రీశైలం, మోట శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జాయ మల్లేశం, కోప గౌరవాధ్యక్షులు కర్రె కృష్ణ, కోపా అధ్యక్షులు కడకంచి మధుసూదన్ కోపా కార్యదర్శి మంత్రి శ్రీశైలం, కోపా కోశాధికారి ఎండ్రు వైకుంఠం, మాజీ కౌన్సిలర్ కర్రెశ్రీను, బాల్దే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో ఆర్వోవాటర్‌ప్లాంట్ ప్రారంభించిన ఎంపీ చామల



జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త : జనగాం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరిచే దిశగా భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు.ఈసందర్భంగా ఆసుపత్రికి వచ్చే రోగులు, బంధువులు, సిబ్బందికి పరిశుభ్రమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీ కిరన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నినాదంతో ప్రజల ఆరోగ్య భద్రత కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరంస్థానిక ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్, జనగామ జిల్లా ఆర్‌టీఏ మెంబర్ అభిగౌడ్, డీసీసీ కార్యదర్శి చిర్ర హన్మంత రెడ్డి, జాయింట్ సెక్రటరీ గొలుసుల దుర్గేష్, జాయ మల్లేష్, వేముల మల్లేష్, మోర్తాల ప్రభాకర్, బండారి శ్రీను, జిల్లా సందీప్, వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎద్దుహరీష్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాల (అటానమస్)లో ఎన్‌సీసీ క్యాడేట్స్ ఎంపిక

జనగామ టౌన్, ఆగస్టు 24 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో ఎన్‌సీసీ ఆర్మీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ప్రవేశాలకు ఎంపికలు 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రహత్ ఖానం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎన్‌సీసీలో బి, సి సర్టిఫికెట్ పొందితే నేరుగా ఆర్మీలో ప్రవేశం పొందవచ్చునని వివరించారు. దేశసేవ చేయడానికి కేంద్ర పారామిలిటరీ ఉద్యోగాలు పొందడానికి ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని, కొన్ని కేంద్ర సంస్థలలో కూడా ఉద్యోగాలకు ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. ఈ సంవత్సరం కళాశాలలో అధికసంఖ్యలో ప్రవేశాలు ఉండుటవలన ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపికలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనడం వలన, కొన్ని ప్రామాణికతలకు అనుగుణంగా విద్యార్థులఎత్తు, బరువు, రన్నింగ్, పుష్అప్, మెడికల్ వైద్యపరీక్ష, రాతపరీక్షలు నిర్వహించి ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు వివరించారు. ఎంపిక నిర్వహణలో పర్యవేక్షణగా కల్నల్ ఎస్.ఎస్.రామదూరై, ఎన్‌సిసి ఇన్స్పక్టర్ ఎం.డి.ఆజాం అలీ, దినకర్ మైడ్, కళాశాల ఎన్‌సీసీ కేర్ టేకర్ డాక్టర్ టి.కళ్యాణి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవీనరాణి, అధ్యాపకులు అనగాని శ్రీనివాస్, సురేఖ, చీటూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ చెస్‌పోటీలు

జనగామ కల్చరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త : గుడాల భూమయ్య గారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించే గుడల ఫ్యామిలీ ఫౌండేషన్ వారి చెస్ ఛాంపియన్షిప్ స్కూల్ లెవెల్ పోటీలను జనగామ పట్టణంలోని గీతాంజలి స్కూల్లో నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన పోటీల్లో అండర్ 9టు అండర్ 14వరకు విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో రిత్విజు, సాకేత్ ,విహాన్, అక్షిత్, సంజయ్, దీక్షిత్, రేవంత్, వైభవ్‌కృష్ణ ఫైనల్స్‌కి అర్హత సాధించారు. గెలుపొందిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ శిల్ప రుంగుట, వినోద్, గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ ప్రతినిధులు గుడాల శ్రీను, గుడాల వేణు, గుడాల శ్రీధర్ అభినందించారు. కాగా, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాసాల సంతోష్‌కుమార్‌ను పలువురు ప్రశంసించారు.



## విద్యుత్ షాక్‌తో గేదె మృత్యువాత

బచ్చన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట గ్రామానికి చెందిన పాతూరి రామిరెడ్డి పాడిగేదె ప్రమాద వశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పొలాల్లో పాడిగేదే పశుగ్రాసం తింటూ విద్యుత్ తీగకు ఎత్తుతక్కువగా ఉండడంతో ప్రమాదవశాత్తు పాడిగేదేకు విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. 1.20లక్షల విలువైన పాడిగేదే పాతురి రామిరెడ్డి జీవనాధారం అని, ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని గేదే యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

## సీనియర్ ఫోటోగ్రాఫర్‌కు ఘనసన్మానం

జనగామ కల్చరల్, ఆగస్టు 24 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్‌ను ఆదివారం జిల్లాకేంద్రంలో జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ వర్క్‌షాప్, నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకరోత్సంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్ జనగామ జిల్లా అధ్యక్షుడు కామిని రాము, జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగురమేష్, చిల్పూర్ మండల అధ్యక్షులు వద్దుల కుమార్, కేశజు రాజేంద్రచారి, పిట్టలరాకేష్, పున్నమ్ చందర్, సంతోష్, ప్రసాద్, రగు, గణేష్, మండల ఫోటోగ్రాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం యువతను మోసం చేసింది

**-తెలంగాణ జాగృతి యువజన విభాగం**

**రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి**

నర్సంపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి ఆదేశాల మేరకు తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర కార్యవర్గం జిల్లాల పర్యటన చేపట్టడం జరిగింది. దీంట్లో భాగంగా ఆదివారం తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేష్ గారి ఆధ్వర్యంలో నర్సంపేటలో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడానికై వారు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల విషయం మరియు వారు ఇచ్చినటువంటి అనేక హామీల అమలు కోసం యువతలో చైతన్యాన్ని కలిగించటం కొరకై ఈ జిల్లాల పర్యటన చేపట్టడం జరిగింది.



కార్యక్రమంలో తెలంగాణ జాగృతి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువతను ఏ విధంగా మోసం చేసిందో చెప్పడం జరిగింది. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి 4000 రూపాయల నుండి మొదలుకొని ఆడపిల్లలకు స్కూటీలు, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడపిల్లకి 2500, యూత్ కమిషన్ ఏర్పాటు చేసి 10 లక్షల రూపాయలు ఎలాంటి వడ్డీ లేని రుణాలను ఇచ్చేటువంటి పథకాలు అయితేనేమి, యువ వికాసంలో ఐదు లక్షల రూపాయల వరకు రుణాలు ఇచ్చే పథకం ఇలా చెప్పుకుంటూ పోతే వారు ఇచ్చినటువంటి 420 హామీలలో ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా కాలయాపన చేస్తూ రైతులకు కూడా సరైనటువంటి సమయంలో యూరియాను సరఫరా చేయడంలో విఫలమైనటువంటి ఈ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య నిరంతర పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్వాల జితేందర్ ప్రజాపతి, నునావత్ రవి రాథోడ్, జాగృతి నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ నియోజకవర్గ నాయకులు వంశీ, రాజు , నవీన్, సురేష్, పూర్ణచందర్, శరత్ ,కాజా,మణికంఠ, పాషా,అభిలాష్ ,రాకేష్, వినోద్,పృథ్వీ,తదితరులు పాల్గొన్నారు.




## దస్తావేజు లేకరి సంఘం నూతన అధ్యక్షుడిగా శ్రీనివాస్

నర్సంపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త



నర్సంపేట దస్తావేజు లేకరి సంఘం నూతన అధ్యక్షుడిగా కాట శ్రీనివాస్ ఎన్నిక అయ్యారు.పట్టణంలో దస్తావేజు లేకరి సంఘం ఎన్నిక జరుగగా అందులో భాగంగా గౌరవ అధ్యక్షుడుగా చందావత్ తిరుపతి నాయక్,అధ్యక్షుడుగా కాట శ్రీనివాస్,ఉపాధ్యక్షుడుగా ఆరెల్లి వేణు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దండెం రాజు,కార్యదర్శిగా రుద్ర రాజేష్,కోశాధికారిగా నన్న నరేష్,కార్యవర్గ సభ్యులుగా రంపిస ప్రవీణ్,అంగోతు ఈరు,మండల శ్రీనివాస్,భూక్య శ్రీనివాస్,బొమ్మగాని సదానందములు ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేసి సంఘాన్ని సన్మార్గంలో నడిపించి కాపాడుకొంటము అని అన్నారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేకరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరు ఎరిగింపు కార్యక్రమం

నర్సంపేట,ఆగస్టు24,ప్రభాతవార్త



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం సర్వాపూర్‌లో వజ్జ లక్ష్మయ్య గారి ఇంటి వద్ద వేదిక నిర్మించి,కొలువు తీర్చి,స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు,భగవద్గీత శ్లోక పారాయణం చేసి 9 వ రోజు ఆగస్టు 24న ఆదివారం శ్రీకృష్ణ ప్రతిమ కొలువు ప్రాంతం నుండి బయలుదేరి సర్వపూర్ శ్రీ కృష్ణుడు కొలువు ప్రాంతం నుండి బయలుదేరి మెయిన్ రోడ్డు పైన,పాకాల రోడ్డు మీదుగా నర్సంపేట అంగడి నుండి నేతాజీ గల్లీలో నుండి గాంధీ బొమ్మ గల్లీ వరకు వెళ్ళి తిరిగి శ్రీకృష్ణుడు కొలువు ఉన్న ప్రాంగణం వరకు ఊరేగింపు కార్యక్రమం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది.అధిక సంఖ్యలో గ్రామస్థులు పెద్దలు పాల్గొన్నారు.నేటి ఊరేగింపు తో కృష్ణాష్టమి వేడుకలు ముగిశాయి.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి గారు,ఉత్సవ నిర్వాహకులు వజ్జ పాపక్క , రజిత, వీరాస్వామి, విజయలలిత, సుమలత, సుష్మ,వంశీ,శ్రీసాయి,రేఖ స్వరూప, రమేష్, చిన్మయి, బన్నీ, స్రవంతి,శ్రీలత,సంయుక్త,జయసుధ,రామకృష్ణ, నిరోషా,సంతసా,వరుణ్ మహబూబాబాద్ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నల్లబెల్లి, ఆగస్టు 24,ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పొడి శెట్టి పైడిరాజు అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించడంతోపాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.. ముందుగా మృతదేహంపై పూలమాలవేశారు. వీరి వెంట నాయకులు కొండి.అశోక్ మాసంపల్లి అఖిల్ మురికి రవి భాష బోయిన సమ్మయ్య కొత్తపెల్లి రమణాచారి గాజు బిక్షపతి కనకం సాల్మహల్. సాగర్ కన్నబోయిన రాజు పొడేటి కిషోర్ సురేష్ హరీష్, సిద్దూ బాబురావు శంకర్ రాజు తదితరులున్నారు.

## నర్సంపేటలో బాయర్ కంపెనీ నూతన ఉత్పాదన బికోటా ఆవిష్కరణ

నర్సంపేట,ఆగస్టు24,ప్రభాతవార్త



నర్సంపేటలోని రెడ్డి ఫంక్షన్ హాల్ ఆవరణలో ఆదివారం బాయర్ కంపెనీ ఆధ్వర్యంలో నూతన ఉత్పాదన బికోటాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ బికోటా గుళికల మందును వరి పొలంలో నాటు వేసిన 15-25 రోజుల మధ్యలో వాడుకోవాలని, దీని వాడకంతో వరి పంటను మోగి పురుగు మరియు ఉల్లికోడు (రాగి గొట్టం) నుండి సమర్థవంతంగా రక్షి ంచుకోవచ్చని తెలిపారు.ఫలితంగా పంటలో అధిక పిలకలు పెరిగి, పచ్చగా వృద్ధి చెంది, రైతులకు ఎక్కువ దిగుబడి అందిస్తుంది అని వివరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సుమారు 30 గ్రామాల నుండి 800 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాయర్ కంపెనీ ప్రతినిధులు హితేష్ శర్మ, శ్రవణ్ కుమార్, అశోక్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సతీష్, డిస్ట్రిబ్యూటర్ నాగుర్ల వెంకన్న, నరేంద్ర కుమార్ మరియు నర్సంపేట డీలర్లు పాల్గొన్నారు.

## నర్సంపేట సబ్‌జైలర్ సస్పెండ్

నర్సంపేట,ఆగస్టు 24,ప్రభాతవార్త



పట్టణానికి చెందిన మహిళా ఖైది సుచరిత ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘనటలో స్థానిక సబ్ జైలర్ లక్ష్మీశృతి సస్పెండ్ అయ్యారు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి.నర్సంపేటకు చెందిన పెండ్యాల సుచరిత వ్యభిచారం కేసులో ఈనెల 13న హన్మకొండ సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఆరెస్ట్ అయ్యి నర్సంపేట సబ్ జైలుకు పంపారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళా ఖైది సుచరితను చికిత్స కోసం పట్టణంలోని ప్రభుత్వ ఆసపత్రిలో చేర్పించగా ఈనెల 21 మృతి చెందింది.ఈ ఘటనపై దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహించారు.సుచరిత మృతికి జైలరే కారణం అంటూ ఆందోళన నిర్వహించారు.దీంతో ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా ఖైది ఆరోగ్య పరిస్థితిని జైలర్ పట్టించుకోకపోవడం వల్లనే ఆమె మృతి చెందినట్లు తేల్చారు.విధిల్లో నిర్లక్ష్యం వహించిన జైలర్‌పై సస్పెండ్ వేటు వేశారు.వరంగల్ మహిళ జైలర్ స్రవంతిని నర్సంపేట జైలుకు ఇన్చార్జి జైలర్‌గా నియమించారు.

## సబ్ జైలర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**-బహుజన రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక**

**రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య**

నర్సంపేట,ఆగస్టు 24, ప్రభాతవార్త

నర్సంపేట మహిళా సబ్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న పెండ్యాల సుచరిత చావుకు కారణమైన సబ్ జైలర్ పై చట్టపరమైన చర్యలు పెండ్యాల సుచరిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయల నష్టపరిహారం మరియు ఆ కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బహుజన్ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా బహుజన్ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య వ్యవస్థాపక సముక్త ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి సబ్ జైల్లో ఖైదీల పరిరక్షణకు ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే తగిన చర్యలు తీసుకొని ఖైదీల ఆరోగ్యాన్ని ప్రతిరోజు పరీక్షి ంచి సరైన వైద్యం అందించేందుకు గాను ప్రతి సభ్యుల్లో ప్రభుత్వ వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని నర్సంపేట సబ్ జైల్లో రిమాండ్ ఖైదీ మృతి చెందిన ఇలాంటి సంఘటనలు మరొక్కసారి జరగకుండా జైలు శాఖ ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకొని ప్రతి జైల్లో ఖైదీలకు ఆరోగ్యవంతమైన భోజనము నిరంతరం వైద్య పరివేక్షణ జరగాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వ వెంటనే ప్రత్యేకమైన చర్యలు చేపట్టి రిమాండ్ ఖైదీ పెండల సుచరిత మృతికి కారకులైన సబ్ జైలు అధికారిపై చట్టపరమైన చర్యలు చేపట్టి ఆ కుటుంబానికి నష్టపరిహారం తో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని లేనియెడల బహుజన్ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని ఒక ప్రకటనలో తెలిపారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట,ఆగస్టు24,ప్రభాతవార్త

పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పాపయ్య పేట గ్రామంలో నెలకొంది.గ్రామానికి చెందిన భూక్య జాళ్లు అనే వ్యక్తి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు అన్నారు.దీంతో మనస్థాపానికి గురై శనివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మ అత్యాయత్నానికి పాల్పడుతున్నారు.వెంటనే చికిత్స నిమిత్తం ద్విచక్ర వాహనంపై నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడన్నారు.కాగా మృతుడి కుమారుడు స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ రాజేష్ రెడ్డి తెలిపారు.

# ఉపాధ్యాయుడు రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు

## వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో





భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్‌పై భూపాలపల్లి మండల విద్యాధికారి అజ్మీరా దేవ భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ భూపాలపల్లి సైన్స్ టీచర్ పెండ్యాల రాజేందర్, ప్రత్యేక అధికారితో విభేదాల కారణంగా విద్యార్థులను లక్ష ్యంగా చేసుకొని హానికర చర్యలకు పాల్పడినట్లు ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. వివరాల ప్రకారం.. ప్రస్తుత ప్రత్యేక అధికారి వెంకట నర్సయ్యపై వ్యక్తిగత విభేదాల కారణంగా సైన్స్ టీచర్ రాజేందర్, పాఠశాల ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా కుట్ర పన్నినట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఆ కుట్రలో భాగంగా, 21/220820 25 అర్థరాత్రి సమయంలో తాగునీటి ట్యాంక్ లో హానికరమైన పురుగు మందు కలిపినట్లు విద్యార్థులు గమనించి తెలిపారని అన్నారు. దీని వల్ల 11 మంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, భూపాలపల్లిలో చికిత్స పొందుతున్నారన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించిన జిల్లా విద్యా అధికారులు, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులు ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించా రని తెలిపారు. రాజేందర్ పై భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ నరేష్ కుమార్‌క్రైమ్ నెంబర్.467/2025 యూ/ఎస్ 109బిఎన్ ఎస్ అటెంప్ట్ టు మర్డర్ కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.



# సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో మల్లారెడ్డి నారాయణ స్పెషలిస్ట్ డాక్టర్లచే సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను నిర్వహించడం జరిగినది అని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలియజేశారు. సి అండ్ ఎండి బలరాం ఆదేశం మేరకు, డైరెక్టర్, పా గౌతం పోట్రూ సలహా మేరకు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ గారి సూచన మేరకు భూపాలపల్లి ఏరియా జీఎం ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ శిబిరానికి సుమారు 450 మంది ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సరైన మెడిసిన్ లు మరియు ఆరోగ్యం పట్ల , ఆహారం తీసుకోవలసిన విధానం పట్ల, సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ హెల్త్ చెకప్ క్యాప్ ను ఏర్పాటు చేసినందుకు, ఉద్యోగులు, ఉద్యోగ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి వైద్య సేవలు ఇంకా సింగరేణి యాజమాన్యం సింగరేణి కుటుంబాలకు అందించాలని, వరంగల్ హైదరాబాద్ కు వెళ్లాలంటే మాకు చాలా వ్యయ, ప్రయాసలు అవుతున్నాయని, కనుక ఇంకా కొన్ని విభాగాల స్పెషలిస్ట్, డాక్టర్లను వైద్య సేవలు, అందించుటకు కృషి చేయాలని ఉద్యోగులు, జిఎం కు తెలియజేశారు . జిఎం సానుకూలంగా స్పందించి తదుపరి నిర్వహించే క్యాంపులో ఇంకా కొంతమంది నిపుణుల డాక్టర్లచే నిర్వహిస్తామని, ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కవింద్ర, సీఎంఓఏఐ భూపాలపల్లి అధ్యక్షులు నజీర్, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేందర్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధిరాలు శ్రీమతి శేషారత్నం, ఇంచార్జ్ తిదిలీపీ, డాక్టర్ గోపి కృష్ణ, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, డాక్టర్ పి ఎస్. గౌతమ్ (కార్డియాలజిస్ట్,) డాక్టర్ ఉజ్వల్ గాజుల( గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్,) డాక్టర్ ఏ జగదీష్ (న్యూరాలజిస్ట్,) డాక్టర్ కే .శేషు మోహన్ (యూరాలజిస్ట్,) మరియు ఏరియా ఉన్నతాధికారులు, ఏరియా హాస్పిటల్ లోని డాక్టర్లు, మరియు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సురవరంకు నివాళులు

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం సిపిఐ, వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ కొనియాడారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్ లో సురవరం మృతికి సంతాపంగా సిపిఐ నాయకులు సురవరం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు నివాళులు అర్పించారు. అనంతరంరాజ్ కుమార్ మాట్లాడుతూ.. పార్టీలో అంచలంచలుగా ఎదిగి అజాతశత్రువుగా పేరుగాంచిన గొప్ప నాయకుడని కొనియాడారు. 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి 1960 వచ్చేసరికి ఎఐఎస్ఎఫ్ విద్యార్థినేతగా ఎదిగి 1966 లో ప్రతి సంఘ జాతీయ కార్యదర్శిగా పనిచేశారని 1972లో అఖిల భారత యువజన సంఘం జాతీయ కార్యదర్శిగా పనిచేశారని వారు గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవ కారుడని 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని వివరించారు. రాజకీయాలలో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని తెలిపారు. వక్తగా మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా ఎదిగిన నేత అని తెలిపారు. 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కృషి చేసి ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొని అనేక కమిటీలలో బాధ్యతలు నిర్వహించిన గొప్ప మేధావి అని కొనియాడారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డికి నిజమైన నివాళిలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు క్యాథరాజ్ సతీష్, కొరిమి సుగుణ, మాతంగి రామచందర్, ఆసిఫ్ పాషా నూకల చంద్రమోళి, జి శ్రీనివాస్, తాళ్ల పోషం, తోట రామచందర్, పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ప్యానెల్ అడ్వకేట్ గా సంగెం రవీందర్

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సంగెం రవీందర్ ను జయశంకర్ భూపాలపల్లి కోర్టులో నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ తరుపున కేసులను వాదించడానికి నియామకం చేయడం జరిగింది. నియామకం అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ, బార్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ హాల్ లో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. తన నియామకానికి సహకరించిన బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ !! అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ బల్ల మహేందర్, బార్ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో పగడాల ఆనందరావు, కనపర్తి కవిత, గార్లపాటి ప్రియాంక, రావుల రమేష్ ఇందారపు శివ, వేశాల అనిల్, రజినీకాంత్, లావణ్య, సంధ్య, తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కృష్ణ కాలనీ పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

భూపాలపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

భూపాలపల్లి కృష్ణ కాలనీ పద్మశాలి పరపతి సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. గౌరవ సలహాదారులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, తౌటం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నికల అధికారి బూర రాజేందర్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. కృష్ణ కాలనీ పరపతి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎలగొ0డ రాజేంద్రప్రసాద్, అధ్యక్షులుగా భాగవత0 బిక్షపతి, ఉపాధ్యక్షులుగా సామల శ్రీనివాస్, బొద్దుల శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా అడ్డగట్ల శ్రీధర్, సహాయ కార్యదర్శిగా కుసుమ చంద్రశేఖర్, కోశాధికారిగా కుసుమ కృష్ణమోహన్, కార్యవర్గ సభ్యులుగా చిప్ప సాయిరాం, అందే మురళి, గడ్డం అశోక్ కుమార్, కందగట్ల రాజు, భీమనపల్లి రమేష్, కొండ బత్తిని మార్కండేయ, అంకం నరసయ్య, గౌరవ సలహాదారులుగా తౌటం ప్రభాకర్, గోనె భాస్కర్, కుసుమ సుధాకర్, పేరాల రవి, ప్రచార కార్యదర్శిగా భీమనాథుల సత్యనారాయణ, కుసుమ రాజయ్య న్యాయ సలహాదారులుగా సంఘం రవీందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల మరణించిన పద్మశాలి కులస్తులకు రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు.



# నానో యూరియాతో అధిక దిగుబడులు

**-మండల వ్యవసాయ అధికారి రాంజీ**

**బయ్యారం,ఆగస్టు24,ప్రభాతవార్త:**



పత్తి, వరి, మొక్కజోన్న వంటి ప్రధాన పంటలు సాగు చేస్తున్న రైతులు ఇకపై సాంప్రదాయ యూరియా బస్తాలకు ప్రత్యమ్నాయంగా నానో యూరియాను వినియోగించి అధిక లాభాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి రాంజీ అన్నారు. ఇప్పటికే కాంప్లెక్స్ ఎరువులు ఒక దఫా యూరియా వాడిన రైతులు రెండవ దఫాగా తప్పనిసరిగా నానో యూరియా వినియోగించాలని చెబుతున్నారు. నానో యూరియా ద్రవరూపంలో ఉండటంతో ఆకుల ద్వారా మొక్కలకు త్వరగా అందడంతో పాటు పోషకాలు సమర్ధంగా అందించి అధిక దిగుబడికి దారి తీస్తుందన్నారు. నానో ఎరువులు నిల్వ చేయడం, రవాణా చేసుకోవడం చాలా సులభమని, మట్టిలో కలుషితాన్ని తగ్గించి పంట దిగుబడుల్లో మెరుగుదల కల్పిస్తుందన్నారు. 500మి.లీ నాయెూ యూరియా బాటిల్ 45కేజీల యూరియా బస్తాకు సమానంగా నత్రజనిని అందిస్తుందని, యూరియా బస్తా 266.50కాగా, నానో యూరియా బాటిల్ రూ.225లకే లభిస్తుందన్నారు. నానో యూరియా 80నుండి90శాతం వరకు పంటకు వినియోగించబడుతుందని, ఘనరూపంలో ఉన్న యూరియా 30నుండి 40శాతమే పంటకు వినియోగించబడుతుందని మిగతాది వృదా అవుతుందన్నారు.

**-రసాయన యూరియాతో నష్టాలు:**

రసాయన యూరియా వాడకం వలన పోషకాల సమతూల్యతకు, నీటి కాలుష్యానికి దారితీస్తుందన్నారు. యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై చేస్తుందని, మొక్కల విడుదల పర్యావరణానికి హాని చేస్తుందని, రసాయన యూరియా అధిక వాడకం వలన పోటాష్, పాస్ఫరస్ లభ్యత తగ్గిస్తుందన్నారు.

**-నానో యూరియా వినియోగవిధానం:**

ఒక లీటర్ నీటికి 2-4మిల్లీ లీటర్ల నానో యూరియా కలిపి పంట పెరుగుదల దశలో రెండు సార్లు పిచికారి చేయాలి. డ్రోన్ స్ప్రేలో 10-20లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకులో 500మి.లీ నానో యూరియా కలపాలన్నారు. వరి పంటలో పిలకలు వేసే దశలో ఒకసారి, పూతకు ముందు మరోకసారి పిచికారి చేయాలన్నారు.

**-నానో యూరియా వాడకం మెలైన పద్ధతి:**

నానో యూరియాలో పోషక సామర్థ్యం ఎక్కువ అని, నేలకు, పంటకు మేలు చేస్తాయని, పర్యావరణాన్ని కాపాడేందుకు నానో దోహదపడుతుందని అన్నారు. నానో యూరియా తక్కువ ఖర్చుతో అధిక లాభం ఇచ్చే కొత్త తరహా ద్రవ ఎరువు అన్నారు. రైతులు సమీప ఫర్టిలైజర్ డీలర్ షాపుల్లో లభిస్తున్న నానోను ఉపయోగించుకోవాలని, పూర్తి వివరాలకు తమ ప్రాంతంలోని రైతువేధికలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బిజెపి ఎదుగుదలను ఎవరు అడ్డుకోలేరు

**బయ్యారం,ఆగస్టు24,ప్రభాతవార్త:**



దేశవ్యాప్తంగా బిజెపికి పెరుగుతున్న ఆధరణను తట్టుకోలేని కాంగ్రెస్ పార్టీ ఓట్ల చోరి పేరుతో వితండవాదం చేస్తుందని బయ్యారం మండల బిజెపి పార్టీ సీనియర్ నాయకులు వన్నం రామారావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని విమర్శించారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.

## సాధారణ ప్రసవాలతో సంపూర్ణ ఆరోగ్యం

**గార్ల,ఆగస్టు24,ప్రభాతవార్త:**



సాధారణ ప్రసవాలతో మహిళల ఆరోగ్యం సురక్షితంగా ఉంటుందని ప్రభుత్వ వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్ సూచించారు. ఆదివారం గార్ల మండంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో గోపాలపురంకి చెందిన పప్పుల స్పందనకి సాధారణ సుఖ ప్రసవం చేశారు. అనంతరం తల్లిబిడ్డలు ఇద్దరు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో గర్భిణీలకు సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించారు. గర్భిణి స్త్రీలు పెద్ద ఆపరేషన్లకు దూరంగా ఉండాలని, ఈ ఆపరేషన్లతో మహిళలు ఎక్కువగా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని, పుట్టె బిడ్డలు సాధారణ ప్రసవం ద్వారా పుడితేనే ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో గర్భిణీలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా నిత్యం ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు గర్భిణీలు వ్యాయామాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది వినీల, స్పందన, పుష్పలత, యాకలక్ష్మి, సూపర్‌వైజర్, ఇస్మాయిల్, ఏఎన్ఎం కవిత, ఆశాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రియురాలికోసం యువకుల ఫైట్

**-పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన పంచాయతీ**

**బయ్యారం,ఆగస్టు24,ప్రభాతవార్త:**



ప్రియురాలి కోసం ఇద్దరు యువకులు పరస్పరం ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హాట్‌టాపిక్ మారింది. స్థానికుల కథనం ప్రకారం ఓ అమ్మాయి కోసం ఇద్దరి యువకుల మధ్య మొదలైన గొడవ కత్తులు, వేటకోడవళ్లతో దాడి చేసుకునే వరకు వెళ్లింది. జిల్లాలోని బయ్యారం మండలానికి చెందిన మొదటి ప్రియుడిని కాదని మహబూబాబాద్ పట్టణానికి చెందిన రెండవ ప్రియునితో తిరుగడంతో మొదటి ప్రియుడు జీర్ణించుకోలేక రెండవ ప్రియునిపై కత్తులతో దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో స్థానికులు అడ్డుకోవడంతో యువకులు కారులోనే కత్తులు వదిలేసి అక్కడి నుండి పరారైయ్యారు. దాడికి పాల్పడ్డ వారిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. పరారీలో ఉన్న వ్యక్తికోసం పోలీసులు గాలిస్తున్నట్లు సమాచారం. యువకుల మధ్య ఘర్షణకు కారణమైన అమ్మాయి ఎవరు..? గొడవకు గల కారణాలేంటని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## నేటి ప్రజావాణి రద్దు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు24,ప్రభాతవార్త:**

నేడు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లాస్థాయి అధికారులందరూ అన్ని మండలాల్లో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో నిమగ్నమై ఉండడం వలన ప్రజావాణి నిర్వహించడం లేదని తెలిపారు. ప్రజలు సోమవారం ధరఖాస్తులతో కార్యాలయానికి రావొద్దని సూచించారు.

## రైతులందరికి యూరియా అందుతుంది

**-రైతులు ఎవరు కూడా అదైర్యపడొద్దు**

**-జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయనిర్మల**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు24,ప్రభాతవార్త:**



రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అందరికి యూరియా అందుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 60వేల ఎకరాల్లో వివిధ పంటల సాగు చేయడం జరిగిందని ఈ పంటలకు కావాల్సిన యూరియా ఇప్పఇ వరకు 22వేల మెట్రిక్ టన్నులు జిల్లాకు రావడం జరిగిందన్నారు. జిల్లాలో ఇఫ్కో కంపెనీకి సంబందించిన 200మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, నేడు మరోక్క 200టన్నుల ఆర్సీఎఫ్ కంపెనీ యూరియా అందుబాటులోకి రానుందని తెలిపారు. ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు తమ తమ మండలాలకు వచ్చే యూరియా వివరాలు మీకు తెలియపరుస్తారని రైతులు ఎవరు కూడా మండలాలకు వచ్చి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, రాష్ట్రస్థాయి సీనియర్ అధికారుల సూచనల మేరకు జిల్లాలో ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారిని నియమించి ప్రత్యేకంగా యూరియా పంపిణి పై పారదర్శకంగా రైతులకు అందజేయుటకు అధికారులు రెండు గంటలకు ఒకసారి నివేదిక సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ రోజు కూడా అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు.

## బార్యభర్తల పంచాయతీలో పెద్దమనషులపై కేసు నమోదు

**మహబూబాబాద్ టౌన్,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బార్యభర్తల పంచాయతీ విషయంలో ఇరువురు పెద్దమనుషులు ఒకరిపై ఒకరు దాడికి దిగడంతో పెద్దమనషులపై కేసు నమోదైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని అబ్బాయి తరుపు వారు, అమ్మాయి తరుపు వారు జిల్లాకేంద్రంలో పంచాయతీ నిర్వహించగా పంచాయతీకి వచ్చిన పెద్దమనుషులు కేసముద్రం మండలానికి చెందిన బానోత్ కిషోర్ మీద మరోవర్గం పెద్దమనుషులు చిన్నగూడూరు మండానికి చెందిన బాదావత్ భాస్కర్, వినోద్‌లు ఇద్దరు కలసి దాడికి పాల్పడ్డారు. దీంతో బానోత్ కిషోర్ పిర్యాదు మేరకు బాదావత్ భాస్కర్, వినోద్‌లపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిలో మానుకోట నెంబర్‌వన్

**-మాజీ మంత్రి సత్యవతిరాథోడ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మానుకోట జిల్లా అభివృద్ధిలో నెంబర్ వన్ గా ఉంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అవినీతిలో మానుకోట జిల్లా నెంబర్ వన్‌గా మారిందని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. ఆదివారం జిల్లాలోని డోర్నకల్ మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేస్తుంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సచివాలయం చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు హైద్రాబాద్‌లో ఉంటూ ప్రజా సమస్యలను గాలికొదిలేస్తున్నారని గ్రామాల్లో సమస్యలు మీకేలా తెలుస్తాయని, ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపులేదని విమర్శించారు. జిల్లాలో కాంగ్రెస్ నాయకులు జోరుగా దందాలకు పాల్పడుతున్నారని యదేచ్ఛగా జరుగుతున్న దందాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. డోర్నకల్‌లో అందరూ కలసి మెలసి నివసిస్తున్నారని మార్వాడిలు గో బ్యాక్ అంటూ సాగుతున్న ప్రచారానికి త్వరలోనే ముగింపు పలుకాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ఆమె వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# రెడ్డి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

**తొర్రూరు ఆగస్టు 24 ప్రభాతవార్త**

రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రెడ్డి గార్డెన్ లో సొసైటీ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డిలు హాజరయ్యారు.13 మంది వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు, 33 మంది పేదరెడ్డి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున మొత్తం రూ.66 వేలు ప్రోత్సాకంగా



అందించారు. రైతులకు టార్పాలిన్లు అందజేశారు.ఆర్ ఎస్ పీ ఎస్ టీ అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ....రెడ్డి సామాజిక వర్గం గొప్ప త్యాగ నిరతిగలదని, అనేక పోరాటాల్లో రెడ్డిలు ముందు వరసలో నిలిచి పోరాడారని గుర్తు చేశారు. వ్యవసాయ రంగం సుసంపన్నం కావడానికి రెడ్డిల శ్రమ దాగి ఉందని, సిరుల పంటలు పండిస్తున్న రెడ్డి సామాజిక వర్గ రైతుల కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని, నిధుల కొరత ఉన్నప్పటికీ అదిగమిస్తూ పాలనను విజయవంతంగా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. సీఎం సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు.తొర్రూరులో రెడ్డిల కోసం ప్రత్యేక ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# వృద్దుల్లో మనోధైర్యం నింపేందుకు అవగాహన సదస్సులు

### -సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభ వార్త:**

వృద్ధుల్లో మనోధైర్యం నింపేందుకు ప్రత్యేక అవగాహన సదస్సులు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల ఆత్మహత్యల నివారణపిల్లల బాధ్యత,ప్రభుత్వ చట్టాలు,వృద్ధుల సంరక్షణ చట్టం అనే అంశాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించి పలు అంశాలను వివరించారు.తమ పిల్లలతో ఇబ్బం దులు పడుతున్న వృద్ధుల కేసుల పరిష్కారంలో కృషి చేస్తున్న 36 మంది సీనియర్ సిటీజేన్స్ సంఘ ప్రతినిధులను సన్మానించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్య చేసుకున్నా విచారణ జరపాలని పోలీసు అధికారులను కోరారు.వృద్ధుల ఆత్మహత్యలకు పాల్పడకుండా వారి పిల్లలు బాధ్యత వహించాలన్నారు. స్వంత ఇంటి లో నుంచి గెంటివేయడం,వృద్ధుల వసతి గృహాలు,అనాధ శరణాలయాల్లో నెట్టి వేయడం,ఆస్తులను బలవంతంగా పిల్లలు తమ పేరిట రాయించుకొని కూడా పోషించక పోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వాటి నివారణకు సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు సూచనలతో జిల్లా,డివిజన్ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వృద్ధుల ఆత్మహత్యల నివారణకు జిల్లా,డివిజన్ ,మండల కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒక మానసిక వైద్య నిపుణుడిని నియమించాలన్నారు.



సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డుల జారీని సంక్షేమ శాఖ పునరుద్దరించాలని,వృద్ధుల కేసుల దరఖాస్తులని ఆన్ లైన్లో సమర్పించాలని ఇటీవల సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసి తెల్ల కాగితం పై దరఖాస్తులు గతం లో వలె అధికారులు స్వీకరించాలని తమ అసోసియేషన్ తరపున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరారు.ఈ సదస్సులో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కౌన్సిలింగ్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్య నారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ ,,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,, యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధోనూరి భూమా చారి , మహిళా సంఘాల నేతలు కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,కరుణ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని సూర్యునికి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ భాద్రపద మాసం శుక్ల పక్షం, పాడ్యమి సందర్భంగా పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, ధర్మకర్త భారతాల రాజసాగర్, చెన్నూరి శ్రీధర్,నాగేశ్వర్, సత్యనారాయణ,రాజేష్, కృష్ణవేణి, రాజు, సాయి కృష్ణ, సత్య నారాయణ,అర్చకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా విద్యాధికారిని కలిసిన ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు

### -ప్రమోషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్, అడాక్విసి గురించి వాకబు చేసిన నేతలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా విద్యాధికారి కె ,రాము తో ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ జేఏసీ ప్రతినిధులు నునావత్ రాజు, నకుమల్ల నర్సయ్య, దుమాల శంకర్ బాబు లు ఉపాధ్యాయులు ప్రమోషన్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ మరియు అడాక్వీసీ గురించి చాలా సందేహాలను అడగడం జరిగింది.జిల్లా విద్యాధికారి చాలా ఓపికతో స్పష్టంగా వివరించి,ప్రమోషన్ లో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా చూస్తామని,ఎలాంటి మీకు సమస్య వచ్చిన మా దృష్టికి తీసుకు రావాలని కోరారు.ప్రమోషన్ లు పారదర్శకంగా జరిగేటట్లు చూడాలని కోరడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు నునావత్ రాజు, నకుమల్ల నర్సయ్య, దుమాల శంకర్ బాబు మరియు మురళీ,రాజేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం

**ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 23**



రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు కోరారు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఆదివారం నిర్వహించారు ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,మాజీ ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్,పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న,గుండ్రపల్లి దేవేందర్,నాయకులు గాడుదూల రాజాలు,పప్పుల వెంకన్న, వెంకన్న, మల్లారెడ్డి,యాకయ్య,వెంకన్న,శ్రీనివాస్,నాగరాజు,రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి ఆశలను కొనసాగిద్దాం



**నెల్లికుదురు,ఆగష్టు 24,ప్రభాతావార్త**

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి ఆశలను ప్రతి ఒక్కరం కొనసాగించాలని వారి పల్లి వెంకన్న అన్నారు. మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి బైసా స్వామి ఉపాధ్యక్షుడు చిర్ర సత్యనారాయణ తూటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేదల కోసం ఎంతో త్యాగం చేసిన వ్యక్తి అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి సాయుధ పోరాటంలో చిన్నతనంలోనే పాల్గొన్న వ్యక్తి అని అన్నారు. ఈయన మృతి దేశానికి తీరని లోటు అని తెలిపారు. కమ్యూనిస్టుల ఊపిరి పోసి ఉద్యమాన్ని పూరింతలుగా చేసిన వ్యక్తి ఈరోజు కోల్పోవడం ఎంతో బాధాకరమైన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు బాలాజీ నాయక్, పెరమాండ్ల గుట్టయ్య గౌడ్, కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, పెరుమాండ్ల బాబు గౌడ్, పెరుమాండ్ల తిలక్ బాబు, చిర్రా సత్యనారాయణ, తూటి వెంకటరెడ్డి, మాదరి ప్రశాంత్, జిలకర యాలాద్రి దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫు మాస్టారుకు సన్మానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కుంగ్ ఫ్ మాస్టారు వెంకటేశ్వర్లుకు వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం సన్మానిం చారు.వాకర్స్ అసోసి యేషన్ అధ్య క్షులు నేరెళ్ల వెంకన్న, వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోని భీమన్న గుడి వద్ద జరిగిన కార్యక్రమంలో మాస్టర్ వెంకటే శ్వర్లును బెస్ట్ కుంగ్ ఫ్ మాస్టర్ 2025 మెమంటో తో సత్కరించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

*రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 24*

పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి శ్రీ హనుమాండ్ల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలం,కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పెండ్లిలక్ష్మి శ్రీ ఎల్లయ్య కోడలు మరణించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి అంతిమ యాత్ర లో పాల్గొన్న.రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి. బీసీసెల్ అధ్యక్షులు మచ్చ కుమార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్ల మండల యూత్ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్ కొండూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరిగాని రాజు గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గుంటుక యాక గ్రామ సీనియర్ నాయకులు పంతంగి యాకయ్య, గుండ వేంకన్న, శ్రీధర్ రావు ,రాయిని యాకన్న, దనబోయిన రాజు,పుల్ల ఎల్లగౌడ్, పెండ్లి రాములు,రామరపు బాబు యూత్ నాయకులు రామరపు రంజిత్ పెండ్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లు దగ్ధం

*ఐనవోలు,ప్రభాతవార్తమండలంలోని*

కక్కిరాలపల్లి గ్రామం వడ్డెరగూడెంలో ఓ ఇ ల్లు దగ్ధమైంది.ఎస్సై పస్తం శ్రీ నివాస్ తెలిపిన వివరాల ప్రకా రం అదే గ్రామానికి చెందిన బో దాసు సాంబరాజు భార్య రా జేంద్రల మధ్య తరచు గొడవ లు అవుతూ ఉండేవి.ఈ క్ర మంలో ఆదివారం భార్యా భర్తల మధ్య గొడవ అవుతుం డగా భార్యను కొట్టే క్రమంలో తన చిన్న కుమారుడు ఆరు సంవత్సరాల బాలుడికి తల కు ,చేతులకు గాయాలయ్యా యి.గొడవ కారణంగా కోపంతో సాంబరాజు ఇంటిలో ఉన్న గ్యా స్ ను విప్పి ఇల్లు తగలబెట్టా డు.స్థానికులు,పోలీసుల సమా చారంతో ఫైర్ ఇంజన్ ఘటన స్థ లానికి చేరుకుంది.అప్పటికే ఇ ల్లు పూర్తిగా దగ్ధమైంది.

## మట్టితో చేసిన ప్రతిమలను పూజిద్దాం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 24 :*

ఏవి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మట్టి ప్రతిమలను పూజిద్దాం. పర్యావరణహిత ప్రేమికులనవుదాం" అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డా.రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల మరియు రసాయన రహిత రంగులను వాడి, తద్వారా జల కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు దేవిశ్రీప్రసాద్, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, క్రాంతి , భరత్ ,శివశంకర్ నమ్రత చందన , ప్రవళిక, మన్విత, సుహన,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు

## మార్షల్ ఆర్ట్స్‌లో బేతంచర్ల విద్యార్థుల ప్రతిభ

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*



మండలంలోని మచ్చర్ల గ్రామ శివారు బేతంచర్ల గిరిజన ప్రాథమిక పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడాలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో బ్రూస్లీ జిట్ కున్ దూ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్స్‌లో బేతంచర్ల విద్యార్థులు కూడా పాల్గొన్నట్లు ఆ పాఠశాల హెచ్ఎం తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలు గెలుచుకోవడంతో పాటు ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కూడా గెలుచుకున్నారని తెలిపారు. ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులు మేరిప్రియ, అక్షిత, లాస్య, మనస్విని, నవదీప్, నందీశ్వర్, సంజయ్, మనువర్ధన్‌లను నిర్వాహకులు, అతిథులు అభినందించినట్లు తెలిపారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీఉపాధి లభించే నైపుణ్య విజ్ఞానందిస్తుంది

*.. ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్ట్ 24*

:డా బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నైపథ్యాలతో విద్యను అందిస్తుందని. ఓపెన్ వర్సిటి విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డా.ఏ వెంకటేశ్వర్లు తెలిపారు. ఓ పెన్ వర్సిటి ప్రచార ప్రక్రియలో భాగంగా, వరంగల్ రీజినల్ సెంటర్ను సందర్శించారు.ప్రొ. పి వెంకటరమణ మాట్లాడుతూ తక్కుల్ ఫిల్ను డిగ్రీ. పి. జి అడ్మిషన్ పొందవచ్చొన్నారు. అత్మిషన్స్ చివరి తేది ఆగష్టు 30.అని ఒక ప్రకటనలో తెలిపారు.ఓపెన్ యూనివర్సిటీ లో చేరిన బి ఏ, బీకామ్, బిఎస్సీ విద్యార్థులకు రిటైలర్స్ అషోసియేషన్ స్కిల్ ఇండియా చేరిన విచ్చార్థులకు, రిటైలర్స్ కాన్సిల్ ఆఫ్ ఇండియా ద్వార ప్రముఖ రంగంలో ఉపాది కల్పస్తున్నా మన్నారు.ఇంటర్, ఐ టి ఐ, ఓపెన్ ఇంటర్, పోలిటెక్నిక్,+2 చదివిన విద్యార్థులు ఓపెన్ వర్సిటిలో అడ్మిషన్ పొందవచ్చు న్నారు.ఓపెన్ వర్సిటీ డిగ్రీ పాసైన వారు నేరుగా ఏదైనా సామాజిక శాస్త్రాల ( సోషలజీ, పాలిటికల్ సైన్స్, హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జర్నలిజం, ఇంగ్లీష్, తెలుగు ) కోర్సులలో అడ్మిషన్ పొందవచ్చు . అలాగే వీ హబ్ ద్వారా మహిళ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఆంత్రప్రెనేర్ గా ఎదగడానికి కృషి చేస్తుందన్నారు.




## ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న భద్రక్క

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*



ప్రగతిశీల మహిళా సంఘం నిర్వహించిన పోరాటాలలో భాగస్వామి కావడమే కాకుండా పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో, అనేక స్త్రీ విముక్తి పోరాటాల్లో పాల్గొన్న భద్రక్కకు పార్టీ విప్లవ జోహార్లర్పిస్తున్నదని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని అయిలయ్య అన్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆదివారం నిర్వహించిన కొటెం భద్రక్క సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్య నిర్భంధాలలో కూడా పార్టీని కాపాడుకోవడంలో భద్రక్క తనదైన పాత్రను పోషించిందని, ఆమె ఆశయసాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. భద్రక్క అకాల మరణం ఎన్డీ పార్టీకి, ప్రగతిశీల మహిళా సంఘానికి తీరని లోటని అన్నారు. ఈ సంతాప సభలో గజ్జి లింగన్న, శ్రీశైలం, పుల్లన్న, అచ్చన్న, వీరస్వామి, నరసయ్య, వెంకన్న, బుచ్చిరాములు, వజ్జన్న, రామనాథం, చినలక్ష్మి, సమ్మయ్య పాల్గొన్నారు.

## సురవరం మృతి తీరని లోటు

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

సిపిఐ మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి మరణం దేశంలోని వామపక్ష ఉద్యమాలకు, నిరుపేద ప్రజానీకానికి తీరని లోటని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. ఆయన మృతి పట్ల తమ పార్టీ పక్షాన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ విప్లవజోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## వైన్‌షాపుల కేటాయింపు శాతం పెంచాలి

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గౌడ కులస్తులకు వైన్ షాపుల కేటాయింపును 25 శాతానికి పెంచాలని సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గీతాకార్మిక సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామగాని యాదగిరిగౌడ్ విజ్ఞప్తి చేసారు. వైన్‌షాపుల టెండర్లలో గత ప్రభుత్వం గౌడ కులస్తులకు 15 శాతం మాత్రమే కేటాయించగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దానిని 25 శాతం చేస్తామని చెప్పి ఇప్పుడు దానిని అమలు చేయడం లేదని, పాత పర్సంటేజి ప్రకారమే నోటిఫికేషన్ ఇచ్చారని అన్నారు. తాము అధికారంలోకి వస్తే కల్లు గీత కార్మికులకు ఎన్నో పథకాలు అమలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్‌పార్టీ విస్మరించిందని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, కాంగ్రెస్‌లు అధికారంలో ఉన్నప్పుడు గౌడ కులస్తుల సంక్షేమం కొరకు పలు పథకాలు అమలు చేసారని, వీటన్నింటిని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం నీరు కార్చిందని ఆరోపించారు. వైన్ షాపుల్లో 15శాతం రిజర్వేషన్ వల్ల గౌడ కులుస్తులకు ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై పునరాలోచించి గౌడ కులస్తులకు వైన్‌షాపుల కేటాయింపును 25 శాతానికి పెంచి నోటిఫికేషన్లు ఇవ్వాలని యాదగిరిగౌడ్ విజ్ఞప్తి చేసారు

## ధర్మస్థలి సంఘటనలో సానిటరీ వర్కర్ అరెస్ట్ రాజకీయ ఒత్తిడితోనే


*ఆగస్టు 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ధర్మస్థలి సంఘటనలో సానిటరీ వర్కర్ ను అరెస్టు చేయడంలో రాజకీయ ఒత్తిడిల కారణంగానే జరిగిందని ఖండిస్తూ అంబేద్కర్ స్టాచ్యు, హనంకొండ వద్ద చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో లు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో చైతన్య మహిళా సంఘం తో పాటు ఐద్వా, సిపిఐఎంఎల్, న్యూ డెమోక్రసీ, సైంటిఫిక్ స్టడీ ఫోరం, డీఎస్ ఏ, పి డి ఎస్ యు, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్,సిఎల్ సి సంఘా లు పాల్గొన్నాయి. ధర్మస్థలి లో అమ్మాయిల మిస్సింగ్ సంఘటనలు, అసజ మరణాలు, కిడ్నాప్లు, అత్యాచారాలు హత్యలు కొత్త కాదు. అక్కడి ప్రజలకు చీరపరిచితము. 2012లో సౌజన్య హత్య జరిగిన తర్వాత పెద్ద ఎత్తున జరిగిన ఆందోళన కార్యక్రమం తర్వాత అమ్మాయిల హత్యల సంఘటనలు తగ్గుముఖం పట్టాయని కర్ణాటక ప్రజలకు కూడా తెలిసిన విషయమే. 1979 వేదవల్లి సంఘటన నుండి వరుసగా జరిగిన సంఘటనలు చర్చకు వచ్చాయి. దాని కారకులు కూడా ప్రజలకు తెలుసు. ఈ నేపథ్యంలో జూన్ 27న ధర్మస్థలి ఆలయంలో 1995 నుంచి 2014 వరకు పనిచేసిన సానిటరీ వర్కర్ చెప్పినటువంటి నిజాలు అనేకం ఉన్నాయి.తానే స్వయంగా పూడ్చిపెట్టిన శవాలు మీడియాలో ప్రచారమైనవి ,మనకందరికీ తెలుసు. జూలై 4న సానిటరీ వర్కర్ కంప్లైంట్ పై ఎఫ్ఐఆర్ నమోదయింది. జూలై 11న కోర్టుకు సానిటరీ వర్కర్ వాంగ్మూలం కూడా ఇవ్వడం జరిగింది. జూలై 20న కేసు సిట్ విచారణ చేపట్టింది. ఆ విధంగా సానిటరీ వర్కర్ చూపించిన 13 స్థలాలలో ప్రభుత్వం తవ్వకాలు చేపట్టింది. అందులో కొన్ని మహిళల అస్తిపంజర ఎముకలు దొరికాయి. ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ ప్రకారంగా ఆధునిక సాంకేతిక అయినా జి పి ఆర్ ద్వారా తవ్వకాలు చేపట్టకుండా పాత విధానాల్లోనే తవ్వకాలు చేపట్టింది. ఈ క్రమంలోనే శానిటేషన్ వర్కర్ పై ఒత్తిడి పెరిగి అది తన ఫిర్యాదును వెనక్కి తీసుకోవడం చేశాడు. తనని తప్పుదోవ పట్టించాడని మీడియా ముందు చెప్పడంతో ఈరోజు ప్రభుత్వం అతని అరెస్టు చేసింది. అలాగే అనన్య భట్ తల్లి అయిన సుజాత భట్ కూడా తన వాఙ్మోలాన్ని వెనక్కి తీసుకోవడం తున్నాం. ఇది ధర్మస్థలి అధికార వర్గం బిజెపి ఎంపీగా రాజకీ య ఒత్తిడిలోనే జరిగిందని అర్థం చేసుకోవచ్చు. శాసనసభలో కూడా గుడి ప్రస్తావన రావద్దని గుడి పెద్దల పేర్లు రావద్దని కూడా చర్చకు వచ్చింది. నిరసన కార్యక్రమంలో సిట్టు నిష్పాక్షి కంగా విచారణ చేపట్టాలని, పద్మలత అస్థికలను ఫోరెన్సిక్ విచారణ చేపట్టాలని, జి పి ఆర్ సాంకేతికతతో తవ్వకాలు చేపట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



## వైద్య చికిత్సకోసం ఆర్థికసాయం

*గూడూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహ్మదలీ భార్య మున్నిసాబేగం అనారోగ్యంతో భాధపడుతుండడంతో వైద్య చికిత్స నిమిత్తం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆర్థికసా యమంది ంచారు. ఈమేరకు ఆదివారం గ్రామపార్టీ నాయకులు మున్నీసాబేగంను పరామర్శించి రూ.10వేలు ఆమెకు అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్‌తో పాటు పూనెం యాకయ్య, భూపతి శ్రీనివాస్, రామన్న, యాకాచారి, వెంకన్న, సారయ్య, రమేష్, హరికృష్ణ, రవి, సురేష్, కీర్యా, ప్రభాకర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఇంధనం.. అద్భుతమైన శక్తివనరు సోలార్

**- కరెంట్ ఆదా..**

**పర్యావరణ పరిరక్షణ..**

**- ప్లాంట్ ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :





సౌరశక్తి వినియోగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామపంచాయతీ భవనాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటుచేసి పెద్దఎత్తున సౌరవిద్యుత్ ఉత్పత్తిచేసే దిశగా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భవనాలతోపాటు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు ఉన్నత విద్యా సంస్థల భవనాల ఇలా ప్రతీశాఖ కి చెందిన ప్రభుత్వ భవనాలపైన సోలార్ విద్యుత్‌ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు కావాల్సిన వైశాల్యం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను ఇప్పటివరకు మూడు మండలాల నుండి వచ్చాయని, మిగతా మండలాల నుండి సంబంధిత అధికారులు రేపటిలోగా నివేదికలను ఇవ్వనున్నారని కలెక్టర్ తెలియజేశారు. ఇటీవల రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌లకు ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లాలో మొత్తం 1248 ప్రభుత్వ భవనాల్లో సోలార్ ఏర్పాటుకి అంచనా వేశామని తెలిపారు. 43.58మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తితో 3,55,480యూనిట్ల విద్యుత్ వినియోగించుకునేల త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. దీనివల్ల దాదాపు నెలకు 18లక్షల రూపాయల కరెంట్ బిల్లులు ఆదా అవ్వనుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కలెక్టరేట్లు ఒకే తరహాలో నిర్మించినందున వాటిపై సోలార్‌ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్రస్థాయిలోనే డిజైన్ తయారవుతుందన్నారు. సోలార్‌ప్లాంట్‌తో పర్యావరణానికి మేలు, పునరుత్పాదకశక్తి లభ్యత, తక్కువ నిర్వహణ ఖర్చులు, విద్యుత్ బిల్లుల్లో ఆదా, దీర్ఘకాలిక పెట్టుబడి ప్రయోజనం ఉంటాయన్నారు. ప్రభుత్వ భవనాలతోపాటు సౌరశక్తి వినియోగించేందుకు ప్రజలు, స్వచ్ఛందసంస్థలు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలు, పన్ను ప్రయోజనాలు వంటి ప్రోత్సాహ కాలను అందుకోవాలన్నారు. యూత్ ఆఫ్ ఇండియా అనే స్వచ్ఛంద సంస్థ స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ ఇప్పటికే ఎర్రగొల్ల పహాడ్, అజ్మీరాతండా, ఉస్నేపు గూడెం, మాణికట్టుగూడెంలో 100ఇళ్లకు 100వీధి దీపాలు, జడ్పీస్కూల్‌లో 2కెడబ్ల్యు సోలార్‌ప్లాంట్, గ్రామ పంచాయతీకి 100వీధి దీపాలు, వాటర్ ట్యాంక్‌కి రూఫ్ టాప్ సోలార్‌ప్లాంట్ అలాగే ఒబుల్‌కేశవపూర్‌లో మెయిన్‌రోడ్ నుండి ఊరిమొత్తంకి అలాగే స్పెషల్‌గా ఎస్సీకాలనీకి 100వీధి దీపాలు, బాలాజీ గుడికి, వెటర్నరీ, రైతు వేదిక, పీహెచ్సి, గ్రామపంచాయతీ, హైస్కూల్, ఎస్సీకమ్యూనిటీ హాల్, చర్చ్‌కి రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఇలాగే ప్రజలు ముందుకు రావాలని, సౌరశక్తి ప్లాంట్ నిర్మాణంలో ప్రారంభ పెట్టుబడి తప్ప, ఇతర ఖర్చులు ఏవీ ఉండవని,



సౌర విద్యుత్‌ప్లాంట్ శబ్ద కాలుష్యాన్ని ఉత్పత్తి, వ్యర్థాలను ఉత్పత్తి చేయదని, పర్యావరణంకు ఎంతోమేలు చేసే సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు మొగ్గు చూపించాలన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన్ పథకం కింద గృహాలలో రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ప్రాజెక్ట్ కోసం 1కెడబ్ల్యు వ్యవస్థకు రూ.30వేల సబ్సిడీ, 2కెడబ్ల్యు వ్యవస్థలకు రూ.60వేలు, 3కేడబ్ల్యు లేదా అంతకంటే ఎక్కువ వ్యవస్థలకు రూ.78వేల సబ్సిడీ ఇస్తుందని, జిల్లాలో ఇప్పటి వరకు 230మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.



# మట్టితో చేసిన ప్రతిమలనే పూజిద్దాం

**పర్యావరణం ప్రేమికులవుదాం**

**డాక్టర్ రతన్ సింగ్ ఠాకుర్**

వరంగల్ జిల్లా బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ ఏవి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో "మట్టి ప్రతిమలను పూజిద్దాం. పర్యావరణహిత ప్రేమికులనవుదాం" అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని ఆదివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల మరియు రసాయన రహిత రంగులను వాడి తద్వారా జల కాలుష్యాన్ని




నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవి కళాశాల ఎన్ఎస్ఎస్ గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ప్రజలలో మార్పు వస్తుందని మట్టి వినాయకుల తయారీ చాలా పెరుగుతుందని ఇది ప్రస్తుతం 25!! ఉన్నదని రానున్న రోజుల్లో 40!! కావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగినది దీని యొక్క ముఖ్య ఉద్దేశం" పిఒపి వద్దు మట్టి వినాయకులే ముద్దు "నినాదంతో పిఒపి మరియు భూమిలో కలువని వ్యర్థాన్ని రసాయన రంగులను చెరువులు సరస్సులలో కలువకుండా చూద్దాం మరియు మట్టి వినాయకుల వల్ల కలుగు లాభాలను ప్రజలకు తెలియజేస్తూ గణేష్ పూజలో వాడే ఇరవై ఒక్క రకాల పత్రిలు వాటి ఔషధ గుణములతో సర్వ రోగాలు పోతాయని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం అనంతరం శ్రీనివాసరావు తయారుచేసిన ఔషధ మొక్కల విలువలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్ అధ్యాపకుడు సర్వేశంగారు, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రబ్బాని, దేవిశ్రీప్రసాద్, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, క్రాంతి ,భరత్ ,శివశంకర్ నమ్రత , చందన ,ప్రవళిక, మన్విత, సుహాన,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# రసాయనశాస్త్ర విభాగంలో వైనాల మధుకర్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 24 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగ పరిశోధకుడు మధుకర్ వైనాలకు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ మధుకర్ వైనాల " సింథసిస్ క్యారెక్టరైజేషన్ అండ్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ బయాలజికల్ ఆక్టివిటీ ఆఫ్ షిఫ్‌బేస్ మెటల్ కాంప్లెక్స్" అనే సిద్ధాంత గ్రంథాన్ని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి పర్యవేక్షణలో పూర్తిచేశారు. నారక్కపేట గ్రామ నల్లబెల్లి మండలం వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ మధుకర్ వైనాల ప్రస్తుతం హనుమకొండ లోని న్యూసైన్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. డాక్టర్ మధుకర్‌కు కళాశాల యజమాన్యం అధ్యాపకులు బోధన్ ఇతరసిబ్బంది స్కాలర్షిప్ విద్యార్థులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# ఉద్యమ నాయకునికి ఆర్థిక సహాయం

కాటారం, ఆగస్టు 24, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల కాటారం (బాలికలు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యాపకుల బృందం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగి బచ్చల సారక్క(స్వరూప) భర్త బచ్చల ఎర్రయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం కళాశాల ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో 7000/ రూపాయలను బచ్చల స్వరూప(సారక్క)కు అందజేశారు. అందజేసిన వారిలో కల్పన, సంధ్యారాణి, మోనిక, సింధు, శివరాణి, కరుణ, కోమల ఉన్నారు. అదే పాఠశాలలో పనిచేస్తున్న మల్లేశ్వరి 500/ వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ మేరకు కళాశాల ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్టిద్దాం

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**

ఆగస్టు 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ వద్ద జీవన్కే ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సంస్థ, నిర్వాహకులు శివ ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల స్టాల్ ను ఆయన ఆదివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అందరికీ ముందుగా రానున్న వినాయక చవితి శుభాకాంక్షలు. అందరి జీవితాల్లో నుంచి విఘ్నాలను తొలగించాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలను... ప్రకృతి పర్యావరణానికి ప్రాధాన్యతనిస్తూ జరుపుకోవాలని కోరారు. స్వతంత్రానికి పూర్వం మనలో ఐక్యతను పెంచేందుకు ఈ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే వారిని గుర్తు చేశారు. పూర్వ కాలంలో గణేష్ విగ్రహాలను స్థానికంగా చెరువులో నుంచి తీసిన మట్టితో తయారుచేసి... స్థానికంగా లభించే పూలు పండ్లు ఔషధ గుణాలు కలిగిన మొక్కలతో తొమ్మిది రోజుల పాటు పూజించి తదనంతరం స్థానిక జలాశయాల్లో నిమజ్జనం చేసేవారు... తద్వారా జలాశయాలు శుభ్రంగా ఉండేవి, కాలక్రమేనా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను, ప్లాస్టిక్ పూలను వాడుతూ పర్యావరణానికి హాని కలిగించే విధంగా ఈ నవరాత్రులను జరుపుతూ ఉండడం బాధాకరం అని అన్నారు. ఇంత భక్తి శ్రద్ధతో పూజలు చేస్తూనే ప్రకృతికి వ్యతిరేకంగా, ప్రకృతిని నష్టం చేయొద్దని కోరుతున్నాను. గత కొన్ని ఏళ్ళు గా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మట్టి వినాయక విగ్రహాలని ప్రతిష్టించాలని ముమ్మరంగా ప్రచారం చేయడం జరుగుతుంది. 10 సంవత్సరాల నుంచి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేస్తూ ప్రజలకు అతి తక్కువ ధరలకు అందిస్తున్న శివను అభినందిస్తున్నా, వినాయక మండపాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులకు, యువకులకు, ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని దాస్యం దాస్యం భాస్కర్ అన్నారు.